03-07-2025
గురువారం
మల్కాజిగిరి
jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 273 | పేజీలు : 8 | వెల : 5
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి

# ఐదు దేశాల్లో మోడీ టూర్



✍ **జయభేరి, న్యూఢిల్లీ, జూలై 2 :**

భారత ప్రధాని నరేంద్ర మోడీ నేటి నుంచి ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల సుదీర్ఘ పర్యటనకు బయలుదేరనున్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ చేస్తున్న అత్యంత సుదీర్ఘమైన విదేశీ పర్యటన ఇది. ఈ పర్యటనలో ఆయన ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలను సందర్శించనున్నారు. ముఖ్యంగా బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడం ఈ పర్యటనలోని ప్రధాన ఉద్దేశ్యం. గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడం, వాణిజ్యం, రక్షణ, శక్తి రంగాల్లో సహకారాన్ని పెంపొందించడంపై ప్రధాని మోడీ దృష్టి సారించనున్నారు. అలాగే, ప్రధానమంత్రి బ్రెజిల్‌లో జరిగే కీలకమైన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలోనూ పాల్గొంటారు.ప్రధాని మోడీ చివరి ఎనిమిది రోజుల పర్యటన జులై 2015లో ఐదు దేశాల పర్యటనకు వెళ్లారు. ఆ సమయంలో ప్రధాని మోడీ రష్యాతోపాటు ఐదు మధ్య ఆసియా దేశాలను సందర్శించారు. ఈ పర్యటన రక్షణ, అరుదైన

...మిగతాది 2 లో



...మిగతాది 2 లో

# పేదలకు నాణ్యమైన విద్య.. వైద్యం మా ప్రాధాన్యతలు

కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు ఏడాదిలో కనీసం ఒక నెల రోజుల పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు సేవలు అందించే ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఒక సామాజిక బాధ్యతగా సామాన్య ప్రజలకు సేవలు అందించడం వల్ల వైద్య వృత్తిలో గొప్ప అనుభూతి, ఆత్మ సంతృప్తి లభిస్తుందని అన్నారు.

- **ప్రైవేటు డాక్టర్లు ఏడాదిలో ఒక నెలపాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందించాలి.. సీఎం రేవంత్ రెడ్డి**

✍ **జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఏఐజీ (AIG) నెలకొల్పిన నూతన ఆసుపత్రిని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్పొరేట్ రంగంలో ఉన్న వైద్యులు ప్రభుత్వ సేవలు అందించాలంటే అనుసంధానం చేయ డానికి వీలుగా ఇప్పటివరకు సరైన వేదిక లేదని, అలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించినట్టు చెప్పారు. "అమెరికాలో స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ఎప్పుడైనా ఇక్కడికి వచ్చినప్పుడు వారు సేవలు అందించాలంటే అందుకు తగిన ప్లాట్‌ఫామ్ ఏదీ లేదు. వారిక్కడ ఉన్న సమయంలో వారి సేవలు అందించాలనుకుంటే అందుకు అనుగుణంగా ఒక వేదిక ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించాం. ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే ప్రాణాలు పోతాయన్న అభిప్రాయం నుంచి దూరం చేయాలన్న ఆలోచనతో కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ రంగంలో వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగానే వందేళ్ల ఉస్మానియా ఆసుపత్రికి 30 ఎకరాల

...మిగతాది 2 లో

# వ్యాపారంగా మారుతున్న విద్యా విధానం



2 లో

# పర్యాటక కేంద్రంగా కుప్పం

- హార్టీకల్చర్ కు దిక్సూచిగా కుప్పం
- చంద్రబాబు నాయుడు



✍ **జయభేరి, కుప్పం :**


కుప్పంలో ఆలయాల అభివృద్ధి కోసం రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశాం. నియోజకవర్గంలో అన్ని ఆలయాలను పునరుద్ధరించేందుకు ప్రణాళిక చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం అయన కుప్పం పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కుప్పంలో గోకులం షెడ్లు కూడా పెద్ద ఎత్తున కట్టించాం. నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికీ ఆవులను ఇచ్చాం. వచ్చే రోజుల్లో కుప్పంలో 10 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అవుతుంది. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం బాగుండాలి. 130 ఇ ఆటోలతో చెత్త సేకరణ చేస్తున్నాం. ఎలక్ట్రిక్ ఆటోలతో తడిచెత్త, పొడిచెత్త సేకరిస్తున్న తొలి నియోజకవర్గంగా కుప్పం మారింది. పర్యాటక కేంద్రంగానూ కుప్పాన్ని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేస్తున్నాం. హార్టీకల్చర్ హబ్ రాయలసీమ అయితే దానికి దిక్సూచిగా కుప్పం మారుతుంది. వివిధ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని కుప్పం యువతకు ఉపాధి, కల్పిస్తున్నాం. కుప్పంలో డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నాం. బిల్ గేట్స్ ఫౌండేషన్ టాటాతో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం. పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేస్తున్నాం. కుప్పం నియోజకవర్గం కోసం జననాయకుడు పోర్టల్ ద్వారా నియోజకవర్గంలో సమస్యలు, అర్జీలకు పరిష్కారం చేస్తాం.

# కర్ణాటక కాంగ్రెస్ లో మళ్లీ అలజడి

✍ **జయభేరి, బెంగళూరు, జూలై 2:**

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి ఊహాగానాలు ఊపందుకున్నాయి. విజయదశమి నాటికి అధికార కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పీఠంతోపాటు పిసిసి అధ్యక్ష స్థానం, మంత్రివర్గంలో మార్పులు చోటుచేసుకుంటాయని కొద్ది రోజులుగా కాంగ్రెస్ అసమ్మతి నేతలు బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. అయితే అధికార మార్పిడి ఉండబోదని, సిద్ధరామయ్యే పూర్తికాలం పదవిలో కొనసాగుతారని ఆయన వర్గం నేతలు ధీమాగా ఉన్నారు. ఒకవేళ ముఖ్యమంత్రి స్థానాన్ని ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు వదిలి పెట్టాల్సిన పరిస్థితి వస్తే పిసిసి అధ్యక్ష పదవిని తనకు చిరకాలంగా మద్దతు ఇస్తూ వస్తున్న మంత్రి సతీశ్ జార్ఖిహోళికి కట్టబెట్టాలని సిద్ధరామయ్య పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు

...మిగతాది 2 లో



# అమెరికా చేతిలో తొత్తుగా మారిన మోదీ



3 లో

# సినీ పక్కీలో గంధం చెక్కల స్మగ్లింగ్

✍ **జయభేరి, చేవెళ్ల :**

చేవెళ్ల మండల పరిధిలోని బస్తేపూర్ గ్రామ శివారులో పక్క సమాచారంతో మాదాపూర్ యస్ఓటీ, చేవెళ్ల పోలీసుల ఆధ్వర్యంలో మహారాష్ట్ర లోని హంట్వాడి గ్రామం, సంగ్లి జిల్లా మహారాష్ట్ర నుంచి రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామంలోనీ ఆంధ్ర ఫర్ప్యూమ్ ఫ్యాక్టరీకి 1000 కిలోల శ్రీగంధం (తెల్ల గంధం) వీటి విలువ సుమారు 30 నుంచి 35 లక్షల రూపాయలు ఉంటుందని చేవెళ్ల ఏసిపి కిషన్ తెలిపారు. గంధం చెక్కలను తరలిస్తున్న MH25AJ3689 DCM ను పట్టుకోవడం జరిగింది అందులో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు డ్రైవర్ అబ్దుల్ అజీజ్, సూపర్వైజర్ సోహెబ్, రైతు విజయ్ హనుమంత్ మానె అదుపులోకి తీసుకున్నారు మిగతా ఇద్దరు ఫ్యాక్టరీ ఓనర్ అబ్దుల్ కుర్వి, మేనేజర్ సిద్దిక్ పరారీలో ఉన్నారు. పట్టుకున్న వారిని రిమాండ్ కు తరలించారని మిగతా వారి గురించి గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్ లో మాదాపూర్ ఎస్ఓటీ సీఐ సంజయ్, ఎస్ఐ లు సతీష్, అజయ్, సిబ్బంది, రవి కుమార్ ఫారెస్ట్ అధికారి, చేవెళ్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఒప్పుకున్నది అని ఎవరైనా అంటే నాలుక చీరేస్తాం



- **కృష్ణా నదిలో నీటి వాటాపై సీఎం అబద్ధపు ప్రచారం**
- **మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజం**

✍ **జయభేరి, హైదరాబాద్, జూలై 2 :**

కృష్ణా నదిలో నీటి వాటాపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అబద్ధపు ప్రచారంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కృష్ణాలో 299:512 టీఎంసీల ద్రోహం కాంగ్రెస్ పార్టీదే అని ధ్వజమెత్తారు. 299 టీఎంసీలకు బీఆర్ఎస్ ఒప్పుకున్నది అని ఎవరైనా అంటే నాలుక చీరేస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ ఈ రేవంత్ రెడ్డి. అబద్దాల వైరస్‌కు విరుగుడు బీఆర్ఎస్ అనే టీకా ఉందన్నారు హరీశ్‌రావు. బయట వాళ్లకు సద్దులు కడుతూ ఇంటి మనిషిపై నిందలు వేస్తున్నడు రేవంత్ రెడ్డి. తెలంగాణ సాధించింది కేసీఆర్, సెక్షన్ 3 సాధించి కృష్ణాలో నీటి వాటా సాధించేందుకు కృషి చేశారు కేసీఆర్. 299:512 హక్కుల విషయంలో కేసీఆర్, హరీశ్ రావు సంతకం పెట్టిండు అని చూపిస్తవా, నేను పదవికి రాజీనామా చేస్తా అని సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్ విసిరారు. గోదావరిలో 968 టీఎంసీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అయితే, కృష్ణాలో 299:512 ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదే కదా..? 2013 నవంబర్ 18న నాడు ఉమ్మడి ఏపీ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటికి రిపోర్టు ఇచ్చింది.

...మిగతాది 2 లో

# మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ పన్ను రిలీఫ్




4 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## విద్య.. వైద్యం మా ప్రాధాన్యతలు

స్థలం కేటాయించి 3 వేల కోట్లతో కొత్త ఆసుపత్రి నిర్మిస్తున్నాం. నిమ్స్‌లో మరో 2 వేల పడకల విభాగం ప్రారంభించబోతున్నాం. అలాగే వరంగల్, అల్వాల్, ఎల్‌బీ నగర్, సనత్‌నగర్ తదితర ప్రాంతాల్లో కార్పొరేట్‌కు దీటుగా రాష్ట్రంలో 7 వేల పడకలతో ఆసుపత్రులను వచ్చే డిసెంబర్ 9 నాటికి అందుబాటులోకి తేవాలని నిర్ధేశించాం. పెరిగిన వైద్య ఖర్చులను దృష్టిలో పెట్టుకుని అధికారం చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 2 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాం. దాంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) కింద ఇప్పటివరకు 14 వందల కోట్లు ఖర్చు చేశాం. నిరుపేదలకు వీలైనంత వరకు విద్య, వైద్యం అందించాలన్న ఆలోచనతో ఆ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. బడ్జెట్‌లో వైద్య రంగానికి 11,500 కోట్లు, విద్యకు 21 వేల కోట్లు కేటాయించాం. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల్లో కోటి మంది సభ్యులను చేర్పించడమే కాకుండా వారందరి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలన్నది మా లక్ష్యం. వారందరికీ వారివారి హెల్త్ ప్రొఫైల్స్‌తో ఒక యూనిక్ ఐడీ నంబర్‌తో కార్డులను జారీ చేయాలి. మహిళలు ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారు. అందుకే నివారణ చర్యల్లో భాగంగా హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయాలన్న ఆలోచన చేశాం. రాబోయే వంద సంవత్సరాలు లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌లో ఒక చాప్టర్ ఆరోగ్య రంగం. అందుకోసం డాక్టర్ నాగేశ్వర రెడ్డి గారి భాగస్వామ్యం కావాలి. క్యాన్సర్ చికిత్సకు సంబంధించి ఇటీవలే ప్రఖ్యాత ఆంకాలజిస్ట్ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. హైదరాబాద్ నగర ప్రజలకు రెండో అతిపెద్ద ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చినందుకు డాక్టర్ నాగేశ్వరరెడ్డి గారికి అభినందనలు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 65 దేశాల నుంచి చికిత్స కోసం ఏఐజీ ఆసుపత్రికి వస్తున్నారంటే అది రాష్ట్రానికి గర్వకారణం. ఏఐజీ ఆసుపత్రి రూపొందించిన జననీ మిత్ర యాప్ వినియోగానికి సంబంధించి అధికారులను పంపించి అధ్యయనం చేయమని చెబుతాం. ప్రస్తుతం నర్సింగ్ ప్రొఫెషన్ కు జపాన్ దేశంలో మంచి డిమాండ్ ఉంది. అందుకే మన వాళ్లకు జపనీస్ ల్యాంగ్వేజ్ నేర్పించాలని నిర్ణయించాం. భారత్ వెనుకబడిన దేశం అన్న అభిప్రాయం నుంచి బయకు తీసుకురావాలి. ప్రపంచంలోనే అనేక విషయాల్లో ఎన్నో విజయాలు సాధించిన చరిత్ర మనకున్నది" అని ముఖ్యమంత్రి వివరించారు.

## కర్ణాటక కాంగ్రెస్ లో మళ్లీ అలజడి

సమాచారం.మరోవైపు కర్ణాటకలో అధికార మార్పిడి గురించి సోమవారం విలేఖరులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందిస్తూ, అంతా పార్టీ అధిష్ఠానవర్గం చేతుల్లో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ విషయంపై ప్రతిపక్ష బిజెపి నేత తేజస్వి సూర్య స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానవర్గం అనేది దయ్యం లాంటిదని, అది ఎవరికీ కనిపించదు, వినిపించదని ఎద్దేవా చేశారు. పార్టీకి అధ్యక్షుడు అధిష్ఠానం కానప్పుడు మరెవరని కూడా ఆయన ఎదురుప్రశ్న వేశారు. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్‌లో ఎలాంటి లుకలుకలు లేవని, తాను, శివకుమార్‌లు కలిసి బాగానే పని చేస్తున్నామని చెప్పడానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రయత్నిస్తున్నారు. మైసూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు నేతలు చేతులు పట్టుకుని పైకెత్తి తాము కలిసే ఉన్నామని చెప్పే ప్రయత్నం చేశారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇరువురు నేతలు కలిసి ఉన్నట్లు పైకి కనిపించినా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతూనే ఉందనేది పార్టీ వర్గాల అభిప్రాయం. వాస్తవానికి 2023లో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినప్పటినుంచి కూడా ముఖ్యమంత్రి పీఠంపై వివాదం కొనసాగుతూనే ఉంది. సిఎం పదవికోసం సిద్ధరామయ్యతో పాటు శివకుమార్ కూడా గట్టిగానే ప్రయత్నించారు. ఇరువురూ చెరి రెండున్నరేళ్లు సిఎం పదవి చేపట్టేలా ఒప్పందం కుదిరినట్లు అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై అటు పార్టీ అధిష్ఠానం కానీ, ఇటు సిద్ధరామయ్య, శివకుమార్‌లు కానీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రాష్ట్రంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి రెండేళ్లు పూర్తికావస్తుండడంతో ఇప్పుడు మరోసారి నాయకత్వం మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి.వాస్తవానికి ముడా స్కామ్, వాల్మీకి కార్పొరేషన్ కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పటినుంచి సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకోవాలని అటు ప్రతిపక్ష బిజెపితో పాటుగా ఇటు కాంగ్రెస్‌లోని అసమ్మతి నేతలు డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అంతేకాదు, సిద్ధరామయ్య తప్పుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోతుందని అప్పుడు 'సందట్లో సడేమియా'గా తాము అధికారంలోకి రావచ్చని కాషాయ నేతలు భావిస్తున్నారని, కాంగ్రెస్‌లో అసమ్మతి కుంపట్ల వెనుక ఆ పార్టీ హస్తముందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అధికారంలోకి రావడంకోసం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఖాళీ ఖజానా పెద్ద అడ్డంకిగా మారడంతో సిద్ధరామయ్య సర్కార్‌పై ప్రజల్లో అసహనం మొదలైంది. దీనికి తోడు నిధులు లేకపోవడం, ఎక్కడికక్కడ అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోవడంతో అధికార పార్టీ నేతల్లో సైతం అసంతృప్తి ఉంది. ఈ తరుణంలో మళ్లీ పార్టీలో అసమ్మతి గళం బలంగా వినిపించడం మొదలైంది.డిప్యూటీ సిఎం శివకుమార్ రెండు, మూడు నెలల్లో ముఖ్యమంత్రి అవుతారంటూ ఆయనకు సన్నిహితుడైన కాంగ్రెస్ ఎంఎల్ఎ ఇక్బాల్ హుస్సేన్ రెండు రోజుల క్రితం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లోగా కర్ణాటకలో నాయకత్వ మార్పు చేయాలని అధిష్ఠానం భావిస్తోందనే ఊహాగానాలు వినిపిస్తున్న తరుణంలో ఇక్బాల్ కామెంట్స్ రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎవరు చెమటోడ్చారో అందరికీ తెలుసునని కూడా ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. తాను దాపరికపు మాటలు చెప్పనని, వాస్తవాలే చెప్తున్నానని ఆయన చేసిన వ్యాఖ్యలతో పరిస్థితి చేయిదాటేలా ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా భావించినట్లు కనిపిస్తోంది. కర్ణాటక పార్టీ వ్యవహారాల ఇంచార్జి, పార్టీ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలాను హుటాహుటిన బెంగళూరుకు పంపించింది. మూడు రోజులపాటు రాష్ట్రంలోనే ఉండనున్న ఆయన అసమ్మతి ఎంఎల్ఎలందరితో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుంటారని, ఆ తర్వాత అధిష్ఠానానికి ఆయన అందించే నివేదికపై సిద్ధరామయ్య భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదిఏమైనా కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి మొదటినుంచీ కలహాల కాపురంగానే ఉండడం గమనార్హం. పార్టీ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో అత్యంత కీలకమైన కర్ణాటకలో పరిస్థితితో కాంగ్రెస్ అధిష్ఠానానికి కూడా తల బొప్పి కడుతోంది.

## ఎవరైనా అంటే నాలుక చీరేస్తాం

ఇదే రిపోర్టును శాసనసభలోనూ పెట్టారు. తెలంగాణకు కృష్ణాలో 299, ఏపీకి 512 ఇచ్చినం అని ఉంటుంది. ఎవరు మరణ శాసనం రాశారు తెలంగాణ నీటి హక్కులకు. మీ చేతగాని తనం, అడుగులకు మడుగులొత్తడం వల్ల 299 వాటా పరిమితం అయ్యింది. అన్ని డ్యాక్యుమెంట్లు విడుదల చేసేందుకు నేను సిద్ధం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.తెలంగాణ నీటి హక్కులు కాపాడంలో మీడియా క్రియాశీలక పాత్ర పోషించాలని చేతులెత్తి మొక్కుతున్నా. అడ్ హక్‌కు, ఫైనల్ అవార్డుకు తేడా తెలియని అజ్ఞాని రేవంత్ రెడ్డి. 2015 జున్ 26లో చేసుకున్న అగ్రిమెంట్ తాత్కాలిక ఒప్పందం అని లేఖలో ఉంటుంది. మీ ముద్దుల అడ్వైజర్ ఆదిత్యానాథ్ సంతకం పెట్టిండు. ఆయనే ఇప్పుడు నీ అడ్వైజర్. తెలంగాణ హక్కులకు ఆనాడు వ్యతిరేకంగా మాట్లాడిండు. తెలంగాణ హక్కులను కాలరాసిన వ్యక్తిని సలహాదారుడిగా పెట్టుకున్నవు. బాబు చెప్పు చేతుల్లో ఉన్నవా, తెలంగాణకు పని చేస్తున్నవా. గురుదక్షిణ చెల్లించాలనే తపనే తప్ప నీకు తెలంగాణ నీటి ప్రయోజనాలు పట్టవు. కేఆర్ఎంబికి ప్రాజెక్టులు అప్పగించాలని జోషి అంటే, లేదు లేదు అప్పగించాలని చెప్పిన వ్యక్తి ఆదిత్యా నాథ్ దాస్. అలాంటి వ్యక్తిని సలహాదారుడిగా పెట్టుకున్నడు. ఈ తాత్కాలిక ఒప్పందంపై సంతకం ఎవరు పెట్టారు మీ సలహాదారుడు.కానీ రేవంత్ రెడ్డి నేను పెట్టిన, కేసీఆర్ పెట్టిండు అంటుండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.జులై 14, 2014 నాడు కృష్ణాలో 299 అన్యాయం అని కేంద్రానికి లేఖ రాసినం. రాష్ట్రం వచ్చిన 42 రోజుల్లోనే ఆనాటి కాంగ్రెస్ మాకు అన్యాయం చేసింది, కొత్త ట్రిబ్యునల్ వేసి నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కేంద్రాన్ని కోరినం. తెలంగాణ పట్ల మా చిత్తశుద్ధికి, నిజాయితీకి నిదర్శనం ఇది. 299 కాక, 581 టీఎంసీలు మాకు కావాలని, ఈ లెక్కంత తేలాలంటే ట్రిబ్యునల్ వేసి పంచాలని 22 పేజీల లేఖ రాసినం. 299ని మేం ఒప్పుకోలేదు. ఇది కాంగ్రెస్ పార్టీ రాసిన మరణ శాసనం. తాత్కాలిక ఒప్పందాన్ని చూపి శాశ్వత ఒప్పందం అని అబద్దాలు చెబుతున్నడు రేవంత్ రెడ్డి. 299 లెక్కుకు ద్రోహి ఆదిత్యానాథ్ దాస్, అయన పెట్టిందే ఈ రాచపుండు. ట్రిబ్యునల్ వేయడంలో ఆలస్యం అవుతుందని మొదటి అపెక్స్ కౌన్సిల్ 2016లో చెప్పినం. రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో అడిగితే షెకావత్ సుప్రీం కోర్టులో కేసు వాపస్ తీసుకోవాలని చెప్పిండు. అప్పుడు కేసు విత్ డ్రా చేసుకొని, సెక్షన్ 3ని సాధించింది బిఆర్ఎస్. 299 శాశ్వత ఒప్పందం మేము చేసుకుంటే, సెక్షన్ 3 ఎందుకు అడిగాము, అపెక్స్ కౌన్సిల్ ఎందుకు పోయాము, ఎందుకు సుప్రీంకు పోయాము. సెక్షన్ 3పై తెలంగాణ వాదనలు ముగింపు దశలో ఉన్నాయి. 2025లో ఈ ఏడాది 763 టీఎంసీలు మనకు వచ్చే అవకాశం ఉంది. ఈ అమాయక చక్రవర్తి 500 టిఎంసీలు చాలు అని అన్నడని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# వ్యాపారంగా మారుతున్న విద్యా విధానం

### ప్రభుత్వ విధివిధానాలు ప్రైవేట్ స్కూళ్లకు అవసరం లేద..!?
### ప్రభుత్వాన్ని నడిపించేది ప్రజల!? ప్రైవేటు వ్యక్తుల..?
### ప్రైవేటు పాఠశాలల దోపిడీ ఆపేదెవరు..!?

**తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నది మన నీళ్లు మన నియామకాలు ఇది ఇప్పుడు మరుగును పడిపోయిందో ఏమో తెలియదు కానీ, మన నియమకాల గురించి ఒకసారి మాట్లాడుకుంటే ఫస్ట్ విద్య విధానం గురించి మాట్లాడుకోవాలి. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ బడులు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయని దీనికి ముఖ్య కారణం గత ప్రభుత్వమే అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది. అంతేకాకుండా ప్రభుత్వ బడుల్లోకి విద్యార్థులు రావడానికి కొన్ని కార్యక్రమాలు బాగానే చేస్తుంది. కానీ ప్రైవేటు విద్యాలయాల మూకుమ్మడి దోపిడీకి ఎందుకు ప్రభుత్వం అటువైపు కన్నెత్తి చూడకుండా ఉంటుంది అన్నది వేయి డాలర్ల ప్రశ్న!?**



**ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ లో ఉప్పల్ రామంతపూర్ హబ్సిగూడ నాచారం మల్లాపూర్ బోడుప్పల్ పీర్జాదిగూడ మేడిపల్లి నాగోల్ తదితర పరిసర ప్రాంతాల్లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమకు ఇష్టరాజ్యంగా తెలంగాణ రాష్ట్రం తమదే అన్నట్టుగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం అనుమతులు లేకుండానే ప్రైవేటు విద్యాలయాలు నడిపిస్తుండడం ప్రభుత్వానికి చెంపపెట్టుగా మారుతుంది. అంటే ఇది ప్రభుత్వ పెద్దల అనుమతితోనే నడుస్తోందా అన్న సందేహం ప్రజలకు వస్తుంది. ప్రైవేటు విద్యాలయాల్లోని విద్యార్థులకు ఫీజులతోనే కాకుండా వాళ్లదే బ్యాగు వాళ్ళవే పుస్తకాలు వాళ్ళవే బట్టలు వాళ్లవే ప్రతిదీ ఆ స్కూల్ యాజమాన్యం ఆమోదం పొందిన దయ ఉండాల్సి వస్తున్న సందర్భం. ఈ భారం మొత్తం విద్యార్థుల తల్లిదండ్రులపై పెనుబారంగా మారుతుంది. ఒకవైపు అనుమతులు లేకుండా ప్రైవేటు విద్యాసంస్థలు నడిపించడమే కాకుండా తమ సొంత సిలబస్ తో కూడిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేస్తూ తమదైన విద్య వ్యవస్థ నడిపించుకుంటున్న ఎవ్వరు ప్రభుత్వ విద్య అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. ఎందుకంటే వారికి అటువైపు చూడకుండా ఉండడానికి కళ్ళకు గంతులు కట్టారేమో తెలియదు... అమాయకంగా గంతలు ఎవరు కట్టారు అని అడగకండి..!?**

✍ జయభేరి, హైదరాబాద్ :

ఇక ప్రైవేటు పాఠశాలల్లో లభించే ప్రతిదీ బయట లభించే ధరల్లో ఒకసారి వ్యత్యాసం పోలిస్తే భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ప్రభుత్వ పాఠ్యాంశాలను బోధించాల్సిన ప్రైవేటు పాఠశాలలు తమ సొంత సిలబస్ తో కూడిన పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధిస్తున్న విద్యాశాఖ తెలంగాణ రాష్ట్రంలో లేదు అని చెప్పడానికి సాక్ష్యంగా నిలుస్తోంది. ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ఇలా విక్రయించే వారికి మునిసిపల్ కమర్షియల్ టాక్స్ శాఖల నుంచి కనీసం అనుమతి తీసుకోవాలన్న సోయి కూడా లేకుండా పోయింది. ఇక ఇంత బతుకు బతికి ఇంటి వెనక చచ్చినట్లు వేలల్లో ఫీజులు కట్టి, ఇరుకైన గదుల్లో పిల్లలను సంఖ్యకు మించి కూర్చోబెట్టి విద్యాబోధన చేయడం ప్రవేటు విద్యాలయాలకు కాసులు కురిపించే వ్యాపారంగా విద్యా వ్యవస్థ మారిపోయింది.

అంతమంది విద్యార్థులకు కనీసం మరుగుదొడ్లు మూత్రశాలలు క్రీడా మైదానాలు ఇంకా ఫైర్ సేఫ్టీ ఇక వీటి గురించి చెప్పుకుంటే మన చెప్పు తీసుకొని మనమే కొట్టుకోవాల్సి వస్తుంది... ఇవన్నీ అనుమతులు లేకుండా ఎంచక్కా ఇరుకు సందుల్లో మొదటి రెండు అంతస్తులు ప్రైవేటు విద్యాలయాలు నడిపిస్తుండడం ఆ ఏరియా విద్యాశాఖ అధికారులు జీవచ్ఛవాల మారిపోతుండడం సోచనీయంగా మారిపోతుంది.

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై నోటీసులు కూడా ఇవ్వకపోవడం తెలంగాణ విద్య వ్యవస్థ అసమర్థత కాదా!? అసలు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ పనిచేస్తుందా? విద్యాశాఖ ఉంటే విద్యాశాఖ ఉన్నత అధికారులుగా ఐఏఎస్ అధికారులు ఏం చేస్తున్నారో కూడా అర్థం కావడం లేదు... ఒకానొక ఐఏఎస్ కు చీరలు ఇస్తే చాలు అనుకున్న పని చేస్తుందనే టాక్ వినిపిస్తుంది... గతంలో విద్యాశాఖ ఉన్నత అధికారులుగా పని చేస్తున్న సదరు మహిళ ఐపీఎస్ అధికారులు చిన్న చిన్న వాటికే లొంగిపోవడం ప్రైవేటు విద్యా వ్యవస్థల జులుం రోజురోజుకీ పెరిగిపోవడం, తెలంగాణ రాష్ట్రంలో మరీ ఎక్కువ అయిపోతుంది. వాస్తవానికి ప్రైవేటు విద్యావ్యవస్థలలో ఫీజులు... వామ్మో అని విద్యార్థుల తల్లిదండ్రులకు కండ్లు బైర్లు కమ్మేలా ఫీజు వివరాలు ఉంటాయి. అంత ఫీజులు చెల్లించిన కనీసం అర్హత లేని టీచర్లతో విద్యాబోధన చేయడం దీనిపై ఎవరు స్పందించకపోవడం విద్య వ్యవస్థ ఉన్నదా లేదా అనే అనుమానం బహిర్గతంగానే వ్యక్తమవుతోంది.

విద్యా వ్యవస్థలో పటిష్టమైన నియమ నిబంధనలు ఉన్నప్పటికీ ప్రైవేటు విద్యా విధానంలో కఠినమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వ విద్య ఉన్నత అధికారులు ఎందుకు అలసత్వం చూపిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఫైర్ సేఫ్టీ లేకుండా విద్యలయాలు నడిపిస్తుండడం విద్యార్థుల జీవితంతో చెలగాటం ఆడడమే. ప్రైవేటు విద్యావ్యవస్థలపై పర్యవేక్షణ లేకపోవడం ప్రైవేట్ ఆర్గనైజేషన్ సభ్యులు గత కొంతకాలంగా ప్రవేట్ విద్యావ్యవస్థలపై తిరగబడుతుండడం ప్రభుత్వానికి కనిపించడం లేదా!? ఇకనైనా తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యవస్థ పటిష్టమైన కట్టుదిట్టమైన కఠినమైన నియమ నిబంధనలను ఏర్పాటు చేసి ప్రైవేటు విద్యాలయాల దోపిడిని అరికట్టాలి. విద్యా వ్యవస్థ పూర్తిగా ప్రజలకు అందుబాటులో ఉండాలి.



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

అది ప్రైవేట్ అయినా ప్రభుత్వ బడులైన ఉచిత విద్యగా అందించినప్పుడే సమాజం దేశం బాగుపడుతుంది. విద్యా వ్యవస్థ సరిగ్గా లేకపోతే ఈ దేశం యువత ప్రశ్నార్థకంగా మారిపోయి దేశానికి కీడు తెచ్చేవారిగా మారిపోవడం మనం టెర్రరిజాన్ని ప్రోత్సహించడంగా మారిపోతుంది...

ప్రైవేటు విద్యా విధానం నాణ్యమైన విద్యను అందిస్తుందని ఒక అపోహ ద్వారా ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రవేటు విద్యా వ్యవస్థలో చదివిస్తుండడం తాహతుకు మించి చదివిస్తుండడం అక్కడ కనీస వసతులు లేక క్రీడ మైదానాలు లేక పిల్లవాడి మానసిక పరిస్థితి ఆత్మహత్యకు దారి తీసేలా ఉంటుంది. ప్రభుత్వం కోట్ల రూపాయలు రైతులపై పెడుతున్నామంటూ మొసలి కన్నీరు కారుస్తున్న రైతులు ఈ దేశానికి ఎంత ముఖ్యమో అంతే ముఖ్యంగా ఈ దేశానికి విద్యార్థులు కూడా ముఖ్యమే అన్న సంగతిని ప్రభుత్వాలు తెలుసుకోవాలి.

దేశమంటే మట్టి కాదు ఈ దేశమంటే మనుషులోయ్ అన్న సూక్తిని నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ పటిష్టమైన నియమ నిబంధనలతో ఆచరణాత్మకంగా పర్యవేక్షణ కొనసాగించాలి... అంతేకానీ రాజకీయ లబ్ధితో ఓటు బ్యాంకుతో నడిచే ఇలాంటి రాజకీయాలను తుద ముట్టించాలి. ఇది ప్రజలందరి బాధ్యత ముఖ్యంగా ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల విధి విధానాలపై మరొక్కసారి ప్రభుత్వం పునరాలోచన చేసి జరుగుతున్న సంఘటనలను పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలి.

## ఐదు దేశాల్లో మోడీ టూర్

భూమి ఖనిజాలు, ఉగ్రవాద నిరోధక చర్యలపై సహకారం వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని అధికారులు తెలిపారు.మోడీ పర్యటన ఘనాతో ప్రారంభమైంది. మూడు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే మొదటిసారి.ఘనా అధ్యక్షుడితో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆర్థికం, ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చిస్తారు.

పశ్చిమ ఆఫ్రికా రాష్ట్రాల ఆర్థిక సంఘం, ఆఫ్రికన్ యూనియన్‌తో భారతదేశ సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ పర్యటన దోహదపడుతుంది.వ్యాక్సిన్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి మద్దతు ఇస్తారు.ఘనా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగిస్తారు. పశ్చిమ ఆఫ్రికాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఘనా ఒకటి. ఘనా ఎగుమతులకు భారతదేశం అతిపెద్ద గమ్యస్థానం. ఘనా నుంచి భారత దేశం చేసే దిగుమతుల్లో బంగారం 70 శాతానికి పైగా ఉంది. జనవరిలో ఘనా అధ్యక్షుడిగా ఎన్నికైన జాన్ మహామా, 2015లో ఇండియాఆఫ్రికా ఫోరం సమ్మిట్ కోసం భారతదేశాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే.

**జులై 3-4: ట్రినిడాడ్ అండ్ టొబాగో**

ఘనా పర్యటన అనంతరం కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోకు మోడీ బయలుదేరుతారు. 1999 తర్వాత భారత ప్రధాని ఈ దేశంలో పర్యటించడం ఇదే ప్రథమం. ట్రినిడాడ్ అండ్ టొబాగో అధ్యక్షురాలు క్రిస్టీన్ కార్లా కంగలూ, ప్రధాన మంత్రి కమ్లా పెర్సాద్‌బిస్సేసర్‌లతో మోడీ సమావేశమవుతారు. ఈ దేశ పార్లమెంటు ఉమ్మడి సమావేశంలో ప్రధాని మోడీ ప్రసంగించనున్నారు. ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక, చారిత్రక సంబంధాలకు ఈ పర్యటన కొత్త ఊపునిస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఆరోగ్యం, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ రంగాల్లో సహకారంపై దృష్టిసారిస్తారు. ఘనా నుంచి మోడీ జులై 3 నుంచి రెండు రోజుల పర్యటన కోసం ట్రినిడాడ్, టొబాగోకు వెళతారు. 1999 తర్వాత భారత ప్రధానమంత్రి ఆ దేశానికి చేయడం ఇదే మొదటిసారి.



**జులై 4- 5: అర్జెంటీనా**

కరేబియన్ దేశం నుంచి నేరుగా దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాకు ప్రధాని వెళ్తారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీతో విస్తృత స్థాయి చర్చలు జరుపుతారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక శక్తి, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇండియాఅర్జెంటీనా భాగస్వామ్యాన్ని మరింత మెరుగుపరచడంపై దృష్టి పెడతారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది.

**జులై 5- 8: బ్రెజిల్**

అర్జెంటీనా పర్యటన ముగిసిన తర్వాత, జూలై 5 నుంచి 8వ తేదీ వరకు బ్రెజిల్‌లో ప్రధాని మోడీ పర్యటిస్తారు. రియో డి జనీరోలో జరిగే 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. ఇది ప్రధానిగా మోడీ నాలుగో బ్రెజిల్ పర్యటన. సదస్సు సందర్భంగా పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై దృష్టి సారించి, ఉగ్రవాదంపై కఠిన వైఖరిని BRICS సదస్సులో వినిపించనున్నారు. డిఫెన్స్, ట్రేడ్, టెక్నాలజీ, ఇంధన సహకారంపై చర్చలు జరుగుతాయి. 2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు భారత్ చేపట్టనున్న నేపథ్యంలో, ప్రస్తుత సదస్సు కీలకమైనది. బ్రెజిల్‌లో బ్రిక్స్ నాయకుల శిఖరాగ్ర సమావేశం.. అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వా ఆహ్వానం మేరకు మోడీ బ్రెజిల్ పర్యటనలో నాల్గవ, అతి ముఖ్యమైన దశలో భాగంగా పర్యటించనున్నారు. జులై 5 నుంచి 8 వరకు బ్రెజిల్‌లో జరిగే 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి మోడీ హాజరవుతారు. ఆ తర్వాత రాష్ట్ర పర్యటన చేస్తారు. ప్రధానమంత్రిగా మోడీ బ్రెజిల్‌కు ఇది నాల్గవ పర్యటన అవుతుంది. 17వ బ్రిక్స్ నాయకుల శిఖరాగ్ర సమావేశం రియో డి జనీరోలో జరుగుతుంది.

**జులై 8- 9: నమీబియా**

ఈ సుదీర్ఘ పర్యటన చివరి దశ నమీబియా. భారత ప్రధాని నమీబియాలో పర్యటించడం ఇది మూడోసారి. నమీబియా అధ్యక్షుడు నెతుంబో నందినదిత్వాతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. నమీబియా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, వాటర్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, భారతదేశ యునైటెడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ అమలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ పర్యటన భారతదేశం తన "గ్లోబల్ సౌత్" దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడంతోపాటు కీలకమైన ప్రాంతీయ, అంతర్జాతీయ వేదికలపై తన ప్రభావాన్ని విస్తరించడంలో కీలక పాత్ర పోషించనుంది. రక్షణ, వాణిజ్యం, ఇంధన భద్రత, వ్యూహాత్మక ఖనిజాలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించడంపై ఈ పర్యటన ప్రధానంగా దృష్టి సారించనుంది.

# అమెరికా చేతిలో తొత్తుగా మారిన మోదీ

- 140 కోట్ల ప్రజల ప్రయోజనాలను ట్రంప్ కు తాకట్టు పెట్టిన మోడీ విధానాలపై పోరాడుదాం
- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో అమెరికా కాన్సులేట్ ముట్టడి, భగ్నం, నేతల అక్రమ అరెస్ట్ చేసిన పోలీసులు
- వలి ఉల్లా ఖాద్రీ/ కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్, రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి




**జయభేరి, హైదరాబాద్ :**

140 కోట్ల ప్రజల ప్రయోజనాలను ట్రంప్ కు తాకట్టు పెట్టిన మోడీ విధానాలు నశించాలని, అమెరికా చేతిలో తొత్తుగా మారిన నరేంద్రమోదీ అని, భారతీయులపై అమెరికా దుర్మార్గ చర్యలు ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఛలో అమెరికా రాయబార కార్యాలయ (అమెరికన్ కాన్సులేట్) ముట్టడి కార్యక్రమాన్ని హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి ర్యాలీగా వెళ్లిన నేతలను, ర్యాలీని అడ్డుకుని తోపులాటలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. మోడీ, ట్రంప్ వేషధారణలతో, నల్ల చొక్కాలను ధరించి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ.. దివాళా కోరు ఉగ్రవాద ప్రేరేపిత దేశం పాకిస్తాన్ కు అమెరికా రెడ్ కార్పెట్ వేస్తూ తన సామ్రాజ్యవాద విష పోకడలను అనుసరిస్తుందని ధ్వజమెత్తారు. ఔర్ ఏక్ బార్ ట్రంప్ సర్కార్ అంటూ అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మోడీ ట్రంప్ గెలుపు కోసం భారతీయులతో మీటింగ్ ఏర్పాటు చేసి ట్రంప్ ను గెలిపించాలని మోడీ కోరడం సిగ్గు చేటు అన్నారు. అనంతరం ఎన్నికల్లో గెలిచిన ట్రంప్ భారతీయులపై తన కర్కషాన్ని ప్రదర్శించాడన్నారు. ఇటీవల కాలంలో జరిగిన భారత్, పాక్ యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ నిసిగ్గుగా మీడియాకు చెప్పినా, మోడీ ఖండించలేదన్నారు. వాస్తవానికి అమెరికాలోని వైట్ హౌస్ లో ట్రంప్, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ ను ఆహ్వానించిన సందర్భంలోనే , మన దేశ ప్రధానమంత్రి మోడీ ను ఆహ్వానించడం, మన ప్రధాని హాజరవ్వడం చూస్తే ట్రంప్ 140కోట్ల ప్రజలను అవమానించడమేనని వారు ధ్వజమెత్తారు. ఐ లవ్ పాకిస్తాన్ అంటూ ట్రంప్ పలుమార్లు అన్నాడని, వ్యాపార దృక్పథంతో మాత్రమే ట్రంప్ ఆలోచిస్తునాడే తప్ప, భారత్ తో స్నేహ సంబంధం పచ్చి మోసం ,దగా అని అన్నారు. ఇటీవల పాకిస్తాన్కు ప్రపంచ బ్యాంకు నుండి 15వేల కోట్లు రుణాలు ఇప్పించింది ట్రంప్ కాదా? ట్రంప్ భారత్ కు చేస్తున్న దుర్మార్గాలను నరేంద్ర మోదీ ఖండించకుండా, 140కోట్ల ప్రజల సార్వభౌమత్వాన్ని, సమగ్రతను తాకట్టు పెట్టొచ్చా? ఇప్పటికైనా సామ్రాజ్యవాద అమెరికా నీచ పోకడలను మోడీ వ్యతిరేకించాలని వారు డిమాండ్ చేశారు.

మొన్నటి వరకు భారత్ కు తిరిగొచ్చిన వారందరూ మెరుగైన ఉపాధికోసం అమెరికా బాటపట్టినవాళ్లేనని, ఆస్తులు తాకట్టుపెట్టి, అందిన చోటల్లా అప్పులు చేసి ఏజెంట్లకు డబ్బులు ధారపోసి మరీ అక్కడికి వెళ్లారన్నారు. అలాంటి వారిని తిప్పి పంపడంలో కర్కశత్వం ప్రదర్శించడమూ సమంజసం కాదని, యుద్ధఖైదీల పట్ల కూడా అమానుషంగా వ్యవహరించరాదన్నది నాగరిక ప్రపంచ కట్టుబాటు. ఈ కట్టుబాట్ల సంగతి అటుంచితే కనీస మానవత్వం కూడా చూపించని ట్రంప్ సర్కారు పోకడలు గర్హనీయమైనవన్నారు. కరడుగట్టిన నేరస్తుల్లా చేతులు, కాళ్లకు సంకెళ్లు, సరుకుల రవాణా చేసే సైనిక విమానాల్లో కుక్కేసిన మూటల్లా సుమారు ముప్పై గంటలకు పైగా ప్రయాణం.. ఇది మన దేశ వలసదారుల తరలింపుపై అమెరికా అమానుష వైఖరి అని ధ్వజమెత్తారు. ఒక వైపు భారత్ తో తమకు స్నేహ సంబంధాలున్నాయని చెబుతూనే మనవారిని అవమానకరంగా, అమానవీయంగా మన దేశానికి పంపిన సంఘటన దారుణమన్నారు. 'మేరా భారత్ మహాన్' అని ఉపన్యాసాలు సందించే మోడీ గొంతు మాత్రం కనీసంగా కూడా పెగల్లేదని ఎద్దేవా చేశారు.

మోడీ, బీజేపీ వల్ల 'వికసిత భారత్'లో నిరుద్యోగం భయంకర స్థాయికి చేరుకుంది. ప్రధాని అభ్యర్థిగా 2014 ఎన్నికల్లో యువతకు మోడీ ఇచ్చిన ప్రధాన హామీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, ఇప్పటి వరకు ఒక్క కొత్త ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. ఇచ్చి ఉంటే నిరుద్యోగిత ఎందుకు కట్టలు తెంచుకుంటుంది? స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా నినాదాలు గాలిలో కలిశాయన్నారు. చివరికి ఎక్కడిదాకా వచ్చిందంటే, విధిలేక వీధుల వెంట పకోడీలు అమ్ముకునే పని కూడా ఉపాధి, ఉద్యోగం కిందికే వస్తుందనే స్థాయికి ప్రధాని,హోం మంత్రి భాష్యాలు చెప్తున్నారని. దేశాన్ని ముందుకు నడిపించాల్సిన యువత ఉపాధి లేక నిరాశ నిస్పృహలతో బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలనేకం ఉన్నాయన్నారు. బీజేపీ ప్రచారం చేసుకునే 'అచ్చేదిన్' వచ్చి ఉంటే ఇంత మంది యువత విదేశాలకు సక్రమంగానో, దొడ్డి దారినో వెళ్లాల్సిన పరిస్థితి వచ్చేది కాదు కదా అని వారు కేంద్ర ప్రభుత్వంను ప్రశ్నించారు. ఈ విడుదల కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సల్మాన్ బేగ్, ఎండీ. కుతుబ్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్,శేఖర్, కళ్యాణ్, నాగరాజు, మోసిన్ ఖాన్, మధుకర్, మధు, సునీల్ పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

- మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్ నగర పరిధిలోని 6వ డివిజన్లో గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద రూ.₹15.00 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా డివిజన్ ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ, అభివృద్ధి పట్ల చూపిన నిబద్ధతకు కృతజ్ఞతలు తెలుపుతూ, మాజీ మేయర్, మాజీ కార్పొరేటర్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జిలాని పాషా, కాంట్రాక్టర్ ఇర్షాద్ ఖాన్, కాలనీ వాసులు రాజశేఖర్, వంగూరి జంగయ్య, బాషా,సాయిరాం, సంగు రాజు,సురేష్, ఇబ్రహీం, సలీం,గౌస్, బిక్షపతి, తాహెర్, చారి, అలవాల బాలయ్య, రాజు, బి.యాదగిరి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 6వ డివిజన్ లో కొత్త రోడ్డు పనులు ప్రారంభం



**జయభేరి, మేడిపల్లి :**

ప్రభుత్వ పాఠశాల నుండి న్యూ సాయి నగర్ వరకు సరైన రోడ్డు లేకపోవడంతో ఇక్కడ స్థానిక ప్రజలు తమ రోజువారీ ప్రయాణానికి మార్గం లేకుండా ఇబ్బందులు పడ్డారు. మాజీ మేయర్ అమర్ సింగ్, స్థానిక 6వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జ్, మేడిపల్లి హనుమాన్ ఆలయ డైరెక్టర్ వంగూరి పరమేష్ ఈ సమస్యను పిఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి రోడ్డు మంజూరు. మేయర్ అమర్ సింగ్, స్థానిక 6వ వార్డు ఇంచార్జ్ వంగూరి పరమేష్ ఈ కొత్త రోడ్డు పనిని సాధ్యం చేశారు. కాబట్టి ఇక్కడి స్థానిక ప్రజలు వారి మాజీ మేయర్ అమర్ సింగ్, వంగూరి పరమేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు యసారాం మహేష్, నవీన్ రెడ్డి, హనుమాన్ ఆలయ చైర్మన్ రాంరెడ్డి, హనుమాన్ ఆలయ డైరెక్టర్ తివిటి ప్రశాంత్, న్యూ సాయి నగర్ కాలనీ అధ్యక్షుడు వినోద్, స్థానిక యువకుడు కరీం, అహ్మద్, జాఫర్, స్థానిక ప్రజలు, కొన్ని కాలనీల అధ్యక్షులు, నివాసితులు పాల్గొన్నారు.



మైసమ్మ గూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ 2వ కన్వకేషన్ డే (గ్రాడ్యుయేషన్ డే) కార్యక్రమంలో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని పట్టభద్రులైన విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. వారికీ మెడల్స్, సర్టిఫికెట్ లను అందజేయడం జరిగింది. అలాగే మల్లారెడ్డి స్కూల్ అఫ్ అగ్రికల్చర్ సైన్స్ లో జరిగిన 2వ కన్వకేషన్ డే (గ్రాడ్యుయేషన్ డే) కార్యక్రమంలో పాల్గొని పట్టభద్రులైన విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. వారికీ మెడల్స్, సర్టిఫికెట్ లను అందజేయడం జరిగింది.

**జయభేరి, మేడ్చల్**



## ఏది ఏమైనా ఇప్పటికైనా రైల్వే బ్రిడ్జి సమస్య పరిష్కరించండి

**జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలారా.. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తెలియజేయునది.. ఘట్కేసర్ రైల్వే వంతెన పై ఏదైతే బ్రిడ్జి ఉన్నదో బ్రిడ్జి ఒక రాజకీయ నాయకులకు దీంతోటి రాజకీయ పదవులు పొందడం, పుట గడుపుకోవడము, మరల పార్టీల మీద దుమ్ము పోయడం, ఏ పార్టీ వచ్చినా.. ఏ పార్టీ ఉన్న అధికారంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వము ఏది ఉన్నా.. ఈ ఘట్కేసర్ గ్రామంలో ఉన్న నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి కొన్ని రోజులు ఎవరు అధికారంలో ఉంటే వాళ్లకు కొమ్ముకాస్తూ.. ఏదైతే బ్రిడ్జి సమస్య ఉందో, బ్రిడ్జి బాధితులు ఉన్నారో వారికి సరి అయిన న్యాయం చేయడం కోసం కాకుండా ఎప్పుడూ ఎలక్షన్స్ వచ్చే ముందు ఆరు నెలల ముందు.. సంవత్సరం ముందు ఈ బ్రిడ్జి విషయాన్ని ఎత్తుకొని వాళ్లు కౌన్సిలర్లుగా.. సర్పంచులుగా.. వార్డ్ మెంబర్లుగా ఈ బ్రిడ్జిని వాడుకొని రాజకీయంగా గెలవడం నిజాయితీగా కొట్లాడక పోట్లాడక పోవడం అసలు బ్రిడ్జి సమస్యను సాల్వ్ చేయకుండా రాజకీయ పబ్బం గడుక్కోవాలి అని గత 18 సంవత్సరాల నుంచి K L R ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కేలార్ చుట్టూ భజన చేసి ఇదే నాయకులు ఎన్నిసార్లు కొబ్బరికాయలు కొట్టిరో మీ అందరికీ తెలుసు. ప్రజలారా అదేవిధంగా సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సుధీర్ రెడ్డి తోటి మాకు శత్రుత్వం ఉంది. కాబట్టి ఈ బ్రిడ్జి పనులు జరగడం లేదు. మాకోసమే బ్రిడ్జిల్లాపుతున్నాడు అని చెప్పుకున్నారు. తర్వాత మల్లారెడ్డి వచ్చిండు. మల్లారెడ్డి బ్రిడ్జి కంప్లీట్ చేస్తాడని కొబ్బరికాయలు కొట్టిచ్చారు. మల్లారెడ్డి వచ్చి మల్లారెడ్డి అధికారం అయిపోయి మంత్రి పదవి పోయింది. ఇప్పుడు మల్లారెడ్డి తోటి ఏమీ కాదు. ఇప్పుడు సుధీర్ రెడ్డి మేం మంచిగా అయిన మల్ల సుధీర్ రెడ్డి తోటే పని అయితది అని చెప్పి ఇయాల మల్లా సుధీర్ రెడ్డి వీళ్లంతా ఒకటే పార్టీలో చేరి ఇదే నాయకులు వేరువేరు పార్టీలో ఉండి ఈ బ్రిడ్జి జరగకుండా చూసి ఇలా రాజకీయ ప్రయోజనాలు చేస్తున్న రోజులు ఎక్కడ పోయినాయి స్థానికంగా సర్పంచ్ పదవులు కౌన్సిలర్ పదవులు ఈ బ్రిడ్జిని అడ్డం పెట్టుకొని పొందిన వ్యక్తులు ఇయ్యాల కేవలం బిజీ కోసం ధర్నాలు దీక్షలని నాటకాలు ఆడుతూ.. ప్రజలందరినీ పక్కదారిన పట్టించి సుధీర్ రెడ్డి కానిస్తలేదు. సుధీర్ రెడ్డి వాళ్ళనే బ్రిడ్జి అయితలేదు. రాంరెడ్డి వాళ్ళనే బ్రిడ్జ్ అయితే లేదని చెప్పిన నాయకులు.. ఈరోజు మరల సుధీర్ రెడ్డి, రామ్ రెడ్డి పంచన చేరి వీళ్ళ రాజకీయ స్వార్థం కోసం ఇలా పొట్ట గడపడం కోసం ఇయ్యాల మీటింగ్లు సమావేశాలు ఏర్పాటు చేసి బ్రిడ్జి సమస్య, బాధితుల సమస్య సాల్వ్ చేస్తామని చెప్పి పేపర్లో గొప్పలు చెప్పుకుంటున్న మాజీ సర్పంచులు.. మాజీ కౌన్సిలర్లు.. మాజీ ఘట్కేసర్ నాయకులు. దీంట్లో ఎవరెవరు వాళ్ళు గుండె మీద చేయి వేసుకొని ఒకసారి ఆత్మ విమర్శలు చేసుకోవాలని కోరుకుంటూ ఈ మెసేజ్ పెట్టడం జరుగుతుంది ఏది ఏమైనా ఇప్పటికైనా రైల్వే బ్రిడ్జి సమస్య సాల్వ్ అయితే ప్రజలందరూ సంతోషిస్తారు.

## అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం

**జయభేరి, మేడిపల్లి :**



జులై 4న ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోతున్న బహిరంగ సభకు, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లో భాగంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నారు. టిపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం బుధవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మేడ్చల్ నియోజకవర్గంలోని బోడుప్పల్లో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నివాసంలో వారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లాకి నియమించబడ్డ ఇంఛార్జిలు టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు శశికళ యాదవ రెడ్డి, మిథున్ రెడ్డి, గజ్జల కాంతం గారు హాజరై నియోజకవర్గంలోని బ్లాక్, మున్సిపల్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, మాజీ మేయర్లకు, మాజీ మున్సిపల్ చైర్మన్లకు, సీనియర్ నాయకులకు దిశ నిర్దేశం చేసి సభను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, మాజీ మేయర్లు తోటకూర అజయ్ యాదవ్, అమర్ సింగ్, శాంతి కోటేష్, మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మక్ అజయ్, మాజీ కార్పొరేటర్ సుమన్ నాయక్, నియోజకవర్గంలోని ఏ బ్లాక్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, నియోజకవర్గంలోని మున్సిపల్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మామిడ్ల ముత్యాలు యాదవ్, తుంగతుర్తి రవి, ముప్పా రామ రావు, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డి, కుమార్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ పోస్ట్ ఆఫీస్ లో 19 లక్షల నిధులు దుర్వినియోగం

- విచారణ చేపట్టిన వనపర్తి పోస్టల్ డివిజన్ అధికారులు
- షాద్ నగర్ పోస్టల్ ఉద్యోగిపై చర్యలకు రంగం సిద్ధం

**జయభేరి, షాద్ నగర్ :**




షాద్ నగర్ షాద్ నగర్ పోస్ట్ ఆఫీస్ లో 19 లక్షల నిధులు దుర్వినియోగమైనట్లు అధికారులు తేల్చారు. బుధవారం షాద్ నగర్ పోస్ట్ ఆఫీస్ లో సూపరిండెంట్ ఆఫ్ వనపర్తి పోస్టల్ డివిజన్ అధికారి భూమన్న ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. పోస్టల్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన నిధులు జమ చేయకుండా స్థానిక పోస్టల్ ఉద్యోగి నిధులను దుర్వినియోగం చేశారని, విచారణలో వెల్లడైనట్లు భూమన్న తెలిపారు. వాస్తవానికి అయితే పోస్ట్ ఆఫీస్ కు సంబంధించిన నిధులను సాయంత్రం వరకు ఆయన కలెక్షన్ లను మొత్తం డబ్బులను స్థానిక పోలీస్ స్టేషన్ లో పెట్టి తిరిగి మరుసటి రోజు పోస్ట్ ఆఫీస్ కు తీసుకురావడం జరుగుతుందని భూమన్న తెలిపారు. రోజువారు ప్రక్రియలో భాగంగానే ఈ తంతు నడుస్తుందని వివరించారు. కానీ స్థానికంగా ఉన్న పోస్టల్ ఉద్యోగి మాత్రం నిధులను దుర్వినియోగానికి పాల్పడినట్లు స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు. శాఖా పరంగా రికార్డులను తనిఖీ చేయగా 19 లక్షల వరకు నిధులు దుర్వినియోగం అయ్యాయని, ఈ నిధులు ఎక్కడికి వెళ్లాయని స్థానిక పోస్టల్ ఉద్యోగిని ప్రశ్నించగా అట్టి డబ్బులు ఇంటి వద్ద ఉన్నాయని చెబుతున్నారని భూమన్న వివరించారు. రెండు రోజుల్లోగా ఆ నిధులు డిపాజిట్ చేయకుంటే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. కానీ ఖాతాదారుల డబ్బులకు మాత్రం ఎలాంటి ఇబ్బంది లేదని, రోజువారి ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని వివరించారు. పోస్టల్ డిపార్ట్మెంట్ కు చెందిన నిధులు మాత్రమే దుర్వినియోగం అయ్యాయని పేర్కొన్నారు.

**పోస్ట్ ఆఫీస్ లో రోజు 10 లక్షల బిజినెస్**

స్థానిక పోస్ట్ ఆఫీస్ లో ప్రతిరోజు సుమారు 10 లక్షల వరకు బిజినెస్ అవుతుందని సూపర్డెంట్ ఆఫ్ వనపర్తి పోస్టల్ డివిజన్ అధికారి భూమన్న వివరించారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ లో కొంత సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమేనని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించడం జరిగిందని, త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బంది తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సొంతభవన విషయమై స్థానిక పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ గారితో చర్చించడం జరుగుతుందని వివరించారు. ఈ తనిఖీలు పోస్టల్ అధికారులు సైదా నాయక్, గోపీనాథ్, సుజన్ నాయక్, రవికుమార్ లు ఉన్నారు.

## బాంగారు పతకాన్ని సాధించిన ప్రణతిలాలిత్యను అభినందించిన వైయస్సార్



**జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ కు చెందిన ఎర్రోళ్ల ప్రణతిలాలిత్య అథ్లెటిక్స్ పోటీలో బంగారు పతకం సాధించింది. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్రాజ్లో ఈనెల 22 నుంచి 24 వరకు జరుగుతున్న 23వ జాతీయ జూనియర్ (అండర్ 20) ఫెడరేషన్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 2025లో ప్రణతిలాలిత్య పాల్గొన్నారు. మహిళల 100 మీటర్ హరస్ జూనియర్ విభాగంలో ఆమె 14.42 సెకన్లలో గమ్యాన్ని చేరుకొని ప్రథమ స్థానంలో నిలిచింది. ఈసందర్భంగా చాంపియన్ షిప్ అధికారులు ప్రణతిలాలిత్యను అభినందించి బంగారుపతకాన్ని అందజేసిన సందర్భంగా మాజి ఎంపీపి మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆ అమ్మాయిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిసారు. ఈ కార్యక్రమంలో అవుషాపూర్ మాజి సర్పంచ్ కావేరి మచ్చేందర్ రెడ్డి, మల్లేష్ మురళి, వేంకటెశ్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం

**జయభేరి, హయత్ నగర్ :**

హయత్ నగర్ డివిజన్లోని RTC మజ్దూర్ కాలనిలో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను నేడు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు అధికారులతో మరియు కాలనీవాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైప్ లైన్ నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని , అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా లెవెల్స్ సరి చూసుకుంటూ భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని వారు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రాజు, సూపెర్వైసోర్ బాలు నాయక్, కాలనీ అధ్యక్షులు సూర్య నాయక్, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు కోసం ఉన్న ఇల్లు కూలగొట్టుకున్న లబ్ధిదారుడు

- తీరా ఇల్లు కూలగొట్టుకున్నాక ఇందిరమ్మ ఇల్లు రాదని చేతులెత్తేసిన అధికారులు



**జయభేరి, నల్గొండ :**

నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని చెప్పడంతో, ఉన్న ఇల్లు కూలగొట్టిన బాధితుడు రాజు ఇల్లు కూలగొట్టి భార్య, ఇద్దరు కూతుర్లతో సమీపంలోని హరిజన కమ్యూనిటీ హాలులో తలదాచుకుంటున్న రాజు తీరా చూశాక ఇందిరమ్మ ఇల్లు రాదని చేతులెత్తేసిన అధికారులు. మొదట జాబితాలో తన పేరు ఉందని, ఇప్పుడు కావాలని తన పేరు తొలగించారని.. తనకు ఇల్లు కల్పించాలని వేడుకున్న రాజు.



మేడ్చల్ మల్కాజిగిరి నూతన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీని మర్యాద పూర్వ కంగా కలిసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన బోడుప్పల్ లో పట్టా భూములను వక్ఫ్ బోర్డు భూములుగా పేర్కొంటూ నిషేధిత జాబితాలో చేర్చి వందలాది ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అంశాన్ని ఆయన దృష్టికి తీసుకె ళ్లడం జరిగింది.

**జయభేరి, మేడ్చల్**

## అందరూ ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలి

- ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు, వాటర్ బాటిల్స్ పంపిణి
- పంపిణీ చేసిన జాతీయ మానవ హక్కుల, క్రైమ్ కంట్రోల్ బోర్డు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్
- ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ సీఐ పి.విజయకుమార్



**జయభేరి, షాద్ నగర్ :**

షాద్ నగర్ పట్టణంలో ఉన్న వెంకటేశ్వర కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో చదు వుతున్న ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు జాతీయ మానవ హక్కుల, క్రైమ్ కంట్రోల్ బోర్డు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగ్స్, పలకలు మరియు వాటర్ బాటిల్స్ జాతీయ మానవ హక్కుల, క్రైమ్ కంట్రోల్ బోర్డు బృందం పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ టౌన్ సిఐ పి. విజయ్ కుమార్, తెలంగాణ జాతీయ మానవ హక్కుల, క్రైమ్ కంట్రోల్ బోర్డు అధ్యక్షులు సురేష్ సింగ్ రాజ్ పురోహిత్, తెలంగాణ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ చందాన జైన్, మహిళా లీగల్ అడివైజర్ దుర్గా దేవి లోథ్, అలాగే ఫరూక్ నగర్ మండల్ ఎంఈఓ మనోహర్, హెడ్ మాస్టర్ శశికళ హాజర య్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ.. అందరూ మంచి పనులు చేయాలని మన షాద్ నగర్ పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ సేవాభావంతో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది శ్రీహరి జనరల్ సెక్రటరీ, అదెట్ల శివ, సాయి, తరుణ్ వైస్ ప్రెసిడెంట్, జి. శ్రీధర్, చిర్ర సందీప్, లింగాల విజయ్ కుమార్, కొవ్వూరి శివ, రావిర్యాల శ్రీధర్ చారి, ఆరె సందీప్, నవీన్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ పన్ను రిలీఫ్ భారీగా రేట్లు తగ్గే వస్తువుల లిస్ట్ ఇదే..!

**జయభేరి, హైదరాబాద్ :**




మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ స్థానంలో జీఎస్టీ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఇది ప్రభుత్వానికి ఆదాయం పెర గటానికి తోడ్పడింది. అయితే ప్రస్తుతం మధ్యతరగతి భారతీయులకు అనుగుణంగా పన్ను రేట్లలో తగ్గింపు ను అందించబోతున్నట్లు వెల్లడైంది.

అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అనేక వస్తువుల ధరలను అధిక జీఎస్టీ బ్రాకెట్ నుంచి తక్కువ పన్నులకు మార్చాలని కేంద్ర ప్రభుత్వం కస రత్తు చేస్తున్నట్లు వెల్లడైంది. ఈ ఏడాది ప్రారంభంలో ఆదాయపు పన్ను విషయంలో పన్ను రహిత ఆదాయ పరిమితిని న్యూ టాక్స్ రీజిమ్ కింద రూ.12 లక్షలకు పెంచుతూ ఆర్థిక మంత్రిత్వ శాఖ బడ్జెట్లో చేసిన ప్రక టన మధ్యతరగతి ప్రజలకు పెద్ద ఉపశమనాన్ని కలి గించిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన ప్రజల కోసం జీఎస్టీ పన్నుల విషయంలో కూడా పెద్ద మార్పులకు కేంద్రం శ్రీకారం చుడుతోందని సమాచారం. దీనికింద 12 శాతం కింద ఉన్న అనేక వస్తువులపై పన్నును 5 శాతానికి తగ్గించనున్నట్లు వెల్లడైంది.

**కేంద్రం తెస్తున్న జీఎస్టీ పన్ను మార్పులతో తగ్గే వస్తువుల లిస్ట్ ఇదే..**

టూత్ పేస్ట్, టూత్ పౌడర్, గొడుగులు, కుట్టు మిషన్లు, ప్రెషర్ కుక్కర్లు, వంట సామాగ్రి, ఎలక్ట్రిక్ గీజర్లు, ఎలక్ట్రిక్ ఇస్త్రీ పెట్టెలు, చిన్న వాషింగ్ మెషిన్లు, సైకిళ్లు, రెడీమేడ్ దుస్తులు, ఫుట్ వేర్, స్టేషనరీ వస్తువులు, వ్యాక్సిన్స్, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు. రేట్లను తగ్గించటం ద్వారా అమ్మకాలు పెరుగుతా యని ఆర్థిక వ్యవస్థలో కొనుగోళ్లు పెరిగి దీర్ఘకాలం లో జీఎస్టీ వసూళ్లు కూడా పెరుగుతాయని కేంద్రం భావిస్తోంది.

ఇటీవల ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా దీనికి అనుగుణంగానే జీఎస్టీ రేట్లలో కీలక మార్పులు తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు ప్రకటించారు. దేశంలోని మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ భారం తగ్గింపుతో రిలీఫ్ ఇచ్చేందుకు తాము తీవ్రంగా కృషి చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. అయితే ఈ నిర్ణయా లకు రాష్ట్రాల మధ్య కొంత సమన్వయం లోబడటం ఆలస్యాలకు కారణంగా మారుతోందని వెల్లడైంది. రాష్ట్రాలు తమ ఓటింగ్ ద్వారా సమ్మతిని తెలిపితే జీఎస్టీ రేట్ల మార్పులు సులభతరం అవుతాయని తె లుస్తోంది. ప్రస్తుతం పంజాబ్, కేరళ, మధ్య ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు ప్రతికూలంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# 15 మొబైల్ ఫోన్లు రికవరీ

- ఫోన్లు పోతే సీఈఐఆర్ వెబ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి : సి ఐ శ్రీనాథ్

**జయభేరి, శామీర్ పేట్, జులై 2 :**




చోరీల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టామని శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్ తెలిపారు. శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గత 3 నెలల్లో చోరీలకు గురైన మరియు పోగొట్టుకున్న ఫోన్ లకు సంబంధించి మొత్తం 23 ఫిర్యాదులు అందినట్లు ఇందులో సిఈఐఆర్ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా ఈ ఫిర్యాదులను నమోదు చేసి నట్లు ఆయన తెలిపారు.కాగా ఇందులో 15 ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందించినట్లు తెలిపారు.ప్రజలు విలువైన వస్తువులు తీసుకెళ్లే టప్పుడు జాగ్రత్తలు పాటించాలని శామీర్ పేట్ సి ఐ శ్రీనాథ్ అన్నారు. ప్రజలు ఎవరూ పాత మొబైల్ ఫోన్లను కొనరాదని సీఐ శ్రీనాథ్ విజ్ఞప్తి చేశారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకో వాలని, నేరస్తులు మొబైల్ ఫోన్లను దొంగిలించి దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. . ఈ సందర్భం గా ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు మాట్లా డుతూ.. పోయిన ఫోన్లు తిరిగి రావే మో అని ఎంతో బాధ అనుభవించామని, తిరిగి మాకు ఫోన్లు దొరికినందుకు సి ఐ శ్రీనాథ్, డి ఐ రాజు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

- ముఖ్య అతిధిగా టీడీపీ పెందుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గండి బాబ్జీ

**జయభేరి, పరవాడ:**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు బాగంగా పెందుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గండి బాబ్జీ ముఖ్య అతిధిగా విచ్చేసి మేజర్ పంచాయితీ పరవాడ గ్రామం లో ఇంటింటా తిరిగి ప్రజలకు అన్ని పథకాలు గురించి వివరించడం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి వారిని అడిగి తెలుసుకోవడం, వాటిని మరింత విస్తృతంగా అమలు చేసేందుకు ప్రజలందరికీ పరిపాలన ఎలా ఉంది ఇంకేం కావాలి అని అడిగి తెలుసు కోవడం జరిగింది. ఈ కూటమి ప్రభుత్వంలో ప్ర జలందరికీ ఇటు సంక్షేమ పథకాలను అభివృద్ధి ఫలాలను సమానంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఆలోచిస్తున్నారు అని ప్రజలకు తెలియజేస్తూ చెప్పడం జరిగింది ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పెందుర్తి నియోజకవర్గం పరిశీలికులుకోరాడ రాజబాబు, గండి వంశీ , పైల సన్యాసిరావు మాస్టర్ , మాజీ జడ్పీటీసీ పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా, కన్నూరు వెంకట రమణ కూండ్రపు శ్రీరామమూర్తి, ఇందల కొండలరావు, గొర్లి శ్రీ నివాస్,మచ్చా శివ, పైలా చిన అక్కునాయుడు గారు, పైలా వరలక్ష్మి గారు,పైల రామచంద్ర రావు, వర్రి చంద్ర శేఖర్ పైల బుజ్జి గారు,గొర్లి శ్రీను, గండి లక్ష్మి, ఇందల లావణ్య,పైల కృష్ణ గారు, గండి మహేష్, కోన కృష్ణ, ద్వారపూడి సంతోష్,ఆచంట రాజు, మొల్లి బాలాజీ, అనకా పల్లి గోవింద్,పోతల మాధవరావు,గుదే శైలజ గారు,కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

# మధ్యాహ్నం భోజన కార్మికుల కనీస వేతనాలు అమలు చెయ్యాలి

**జయభేరి, పరవాడ:**




అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పాఠశా లలో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం కార్మి కులకు కనీస వేతనాలు అమలుచెయ్యాలని ఐధ్వ జిల్లా యూనియన్ గౌరవ అధ్యక్షులు పి మాణిక్యం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పి మాణిక్యం మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికులకు కనీసం వేతనం అమలు చేయాలని ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు సరిపోలేదని ధరల చూస్తే ఆకాశాన్ని అంటుతున్నాయని కూరగాయలు పప్పులు రేట్లు విపరీతంగా పెరిగాయని ప్రభుత్వ ఇస్తు న్న డబ్బులు సరిపోవడం లేదని ఇబ్బందులకు గురవుతూ ఉన్నారని ప్రతినెలా ఒకటో తారీకు కి బిల్లులు ఇవ్వాలని సెలవులు ఇచ్చినప్పుడు కూడా జీతం ఇవ్వాలని యూనిఫామ్ కల్పిం చాలని ఐడెంటి కార్డు ఇవ్వాలని రాజకీయ వేధింపులు అరికట్టాలని మెనూ ప్రకారం గా విద్యార్థులకు డబ్బులు పెంచాలని నాణ్యమైన బియ్యం ఇవ్వాలని తెలియజేసారు. ఈ కార్యక్ర మంలో మధ్యాహ్నం భోజనం గౌరవ అధ్యక్షులు పి మాణిక్య, కే ఆదిలక్ష్మి, గండి లక్ష్మి, నాగమణి, నూక రత్నం,కే లక్ష్మి, నూకాలమ్మ, రత్నకుమారి, పార్వతి, రత్నం తదితరులు పాల్గొన్నారు.




## బంగారు బోనంతో బల్కంపేటకు ఊరేగింపు

**జయభేరి, సికింద్రాబాద్ :**

ఆషాడ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా సప్తమాతృకలసప్త బంగారు బోనం సమర్పణలో భాగంగా భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ ఆధ్వర్యంలో హరిబౌలి శ్రీ అక్క న్న మాదన్న దేవాలయం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం వివిధ కళాకారుల నృత్యాల నడుమ భాజా భజంత్రీల తో జోగిని నిషా క్రాంతి. నృత్యాల తో బల్కంపేట రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయానికి మూడవ బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలు. ఓడిబియ్యంతో బయలుదేరారు. ఈ సంద ర్భంగా భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో పాటు పాడి పంటలు పచ్చగా ఉండాలని కోరుతూ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాలకు చెందిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇది నా దేశం...

నవ భారతదేశం... భవిష్యత్తు అంతా శూన్యం...
నింగికెగుస్తున్న సాంకేతిక పరిజ్ఞానం...
అవధులు దాటుతున్న కులం మతం పునాదులు దాటని వైనం...
కులం పునాదుల మీద నిర్మితమవుతున్న నా భారత దేశమ.....
నవ భారత రాజ్యాంగం కొందరికే సొంతం అవుతున్న సమ సమాజమా....
నీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని... ఎందరు ఎందరో మొ త్తుకున్నా మూగదయి పోతున్నది దేశం...
స్వార్థ రాజకీయాలు అధికార పీఠాన్ని దక్కించుకుంటుంటే..
ప్రజలే దేవుళ్ళని పెదాలపై పలికే నాయకులకి పట్టాలు కడుతుంటే....
కాసులు ఇస్తే ఓట్లు వేసే జనాలు ఉన్నంతవరకు... ఈ దేశం కులం పునాదుల మీదనే నడుస్తుంది...
మత రాజకీయాలకు ఊతం పోస్తుంది..



**కడారి శ్రీనివాస్**
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

# ఆరు నెలల్లో.. పండగ వాతావరణంలో గృహ ప్రవేశాలు చేపట్టాలి

- నియోజకవర్గంలో. 2938 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు
- రైతు భరోసా కింద రైతుల ఖాతాలలో రూ 9 వేల కోట్లు జమ
- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల వర్తింపు
- పార్టీ కార్యకర్తల శ్రమ, కష్టాన్ని గుర్తుంచుకుంటాం
- డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



**జయభేరి, వర్గల్, జూలై 02 :**

పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలు వర్తింపజేస్తుండగా, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తున్నట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వర్గల్, తునికి ఖల్సా, మినాజి పేట, జబ్బాపూర్, శేరిపల్లి గ్రామాలలో లబ్ధిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే అర్హులైన 2938 మంది లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. మరిన్ని ఇండ్లు మంజూరీకి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉండగా, ప్రజా పాలనలో పేదలు సంతోషంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను రైతులు, మహిళలు, యువత, పేదల చెంతకు చేర్చుతూ వారి కళ్ళల్లో ఆనందం చూస్తున్నట్లు చెప్పారు. దివంగత ప్రధాని ఇందిరమ్మ పేదలకు ఇండ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోగా, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కేవలం తొమ్మిది రోజుల్లో రూ 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలలో జమ ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. పేదల ఆరోగ్యాన్ని పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 10 లక్షలకు పెంచి కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వానికి భిన్నంగా సీఎం రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఇప్పటికే రూ 900 కోట్లను మంజూరి చేయగా, ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన సన్నధాన్యానికి రూ 500 బోనస్ జమ చేస్తున్నట్లు చెప్పారు. పేదల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో లక్షా 86 వేల గృహాలకు 200 ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తుండగా, లక్షా 79 వేల గృహాలకు రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉండాలని, ఆరు నెలల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని కోరారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శ్రీనివాస్, నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు విజయ మోహన్, ప్రభాకర్ గుప్త, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీ విద్యా కుమార్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సాయి గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నేతలు గోపాల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, రామచంద్రం, భూమయ్య, శంబయ్య, కుమార్, రవి, కొండల్ రెడ్డి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పరంగా ముందున్న రామంతపూర్ డివిజన్

**జయభేరి, ఉప్పల్ :**

రామంతపూర్ డివిజన్లో అభివృద్ధి పనులలో భాగంగా ఈరోజు ఏడిఆర్ యం హాస్పిటల్ నుండి కార్డినల్ గ్రేసెస్ స్కూల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, డివిజన్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈరోజు ప్రారంభమైన ఈ రోడ్డుకు రూ.1 కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో శంకుస్థాపన చేయబడింది. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు బాలరాజు, కాపర్తి మోహన్, రమేష్, బిజెపి నాయకులు కుమార్ స్వామి, నిరంజన్ గౌడ్, దయాకర్ రెడ్డి కృష్ణమూర్తి, BRS పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, పవన్, మహమ్మద్ జాంగిర్, మంజుల, ఇందిరా, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రగతి నగర్ కాలని సమస్యలు తప్పక పరిష్కరిస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

రామంతపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ లో నెలకొన్న సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ప్రగతి నగర్ లో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావుతో కలిసి పర్యటించారు. కాలనీ ప్రధాన సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్స్, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ గురించి చర్చించడం జరిగింది. అధికారులతో కలిసి పర్యటించారు. సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, వెంకట్ రావు, కృష్ణమూర్తి, బుచ్చిరెడ్డి, జగదీశ్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, ప్రభాకర్ యాదవ్, శివ ప్రసాద్ BRS పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, పవన్, జహాగీర్, సూరాం శంకర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**జయభేరి, కాప్రా :**


డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కమాన్ వద్ద 90 లక్షల రూపాయల నిధులతో స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా నెరవేరుస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, DE బాలకృష్ణ, AE కీర్తి, మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ రథయాత్ర



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లిలో పూరి జగన్నాథ రథయాత్ర వర్షం ను సైతం లెక్క చేయకుండా చింతపల్లి పుర విధుల్లో ఆ జాగనాధుడి రథ యాత్ర కొనసాగింది. భక్తులు అధిక సంఖ్యలో రథయాత్రలో పాల్గొని భక్తి కీర్తనలు పాడినారు మహిళల కోలాట ల తో రథయాత్ర కొనసాగింది. రథయాత్ర చింతపల్లికి రావడంతో చింతపల్లి పరిసర భక్త వాసులకు ఆనందానికి అవధులు లేకుండా పోయింది. రథయాత్రలో చింతపల్లి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.





## ఆర్.టి.ఐ కమీషనర్ ను సన్మానించిన గ్రామీణ వైద్యులు

**జయభేరి, తుర్కపల్లి, జూలై 02 :**

తుర్కపల్లి మండల కేంద్రంలో ఆర్.టి.ఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డిని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్నకిష్టయ్య బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరెడ్డి అయోధ్య రెడ్డి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి ఉన్నత పదవి వరకు వెళ్లడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి పాల్గొన్నారు

## ఆయుర్వేద చికిత్స పై రైతులకు అవగాహన సదస్సు



**జయభేరి, తుర్కపల్లి, జూలై 02 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయుర్వేద చికిత్స పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిన్న గోపి ఆయుర్వేద చికిత్స యొక్క గొప్పతనం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాల మల్లయ్య, భార్గవ రామారావు, కోటేశ్వరరావు, ఆకుల లక్ష్మి, పడాల చంద్రం, ఆకుల దేవయ్య, పెద్దాకుల బలరాం, కందుకూరి అమర్నాథ్, సిద్దులు, మడిగే స్వప్న, సుంకరి కుమార్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది

ఎమ్మెల్సీ కవిత

**జయభేరి, ఖమ్మం:**

నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహపురం లో ఇటీవల మరణించిన నల్లబోతు నరసింహారావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోంది. తెలంగాణా రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 90 మందికి పైగా విద్యార్థులు చనిపోయారు. కేసీఆర్ పెట్టిన గురుకులాలను చూసుకోలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు.

## మున్సిపాలిటీలో నీటి సమస్యను పరిష్కరించాలి

**జయభేరి, గజ్వేల్, జూలై 02 :**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ గజ్వేల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణకు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఇటీవల నూతనంగా కమిషనర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి దేవులపల్లి మనోహర్ యాదవ్ బాలకృష్ణను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గతంలో రెండు మూడు గంటలు నీళ్లు వచ్చేవని, ఇప్పుడు అరగంట వస్తే ఎక్కువ అయిపోయిందని, నీళ్లు రోజు వచ్చేటట్టు చూడాలని, లేకపోతే మహిళలు ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కావున వెంటనే నీటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకటరెడ్డి, గజ్వేల్ బీజేపీ నాయకులు నాగు ముదిరాజ్, పంజాల రాజుగౌడ్, గజ్వేల్ బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి మాద్దురి నరసింహా ముదిరాజ్, బీజేవైఎం నాయకులు రాజేశ్వర్ చారి పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించాలని



- విద్యాశాఖ బడ్జెట్ ను 15 % పెంచుతామని మేనిఫెస్టో లో చెప్పి ఏడు శాతం కు పరిమితం
- రేవంత్ రెడ్డి కి రియల్ ఎస్టేట్ మీదున్న ప్రేమ విద్యావ్యవస్థ పై లేదు
- ప్రభుత్వ తీరుతో ప్రైవేటు స్కూళ్ల సంఖ్య పెరుగుతోంది ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల పై నియంత్రణ లేదు
- విద్యా సంవత్సరం మొదలైనా విద్యా శాఖ మీద రేవంత్ రెడ్డి కనీసం సమీక్ష చేయలేదు
- విద్యార్థుల సమస్యలపై BRSV పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. సమస్యలను పరిష్కరించే వరకు కూడా పోరాటం కొనసాగిస్తాం
- తెలంగాణలో విద్యావ్యవస్థను కేసీఆర్ బలోపేతం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది
- ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా ముఖ్యమంత్రి సందర్శించారా కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్నారు
- బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

**జయభేరి, దేవరకొండ :**

ప్రభుత్వ విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించాలని అని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. బుధవారం BRSVబడిబాట BRSV రాష్ట్ర కమిటీ పిలుపు మెరకు బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధ్వర్యంలో BRSV బడి బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది దేవరకొండ మోడల్ స్కూల్ సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాశాఖ బడ్జెట్ ను 15 % పెంచుతామని మేనిఫెస్టో లో చెప్పి ఏడు శాతం కు పరిమితం చేశారు అని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి కి రియల్ ఎస్టేట్ మీదున్న ప్రేమ విద్యావ్యవస్థ పై లేదు అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ తీరుతో ప్రైవేటు స్కూళ్ల సంఖ్య పెరుగుతోంది ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల పై నియంత్రణ లేదు. విద్యా సంవత్సరం మొదలైనా విద్యా శాఖ మీద రేవంత్ రెడ్డి కనీసం సమీక్ష చేయలేదు అని ఆయన అన్నారు. విద్యార్థుల సమస్యలపై BRSV పక్షాన ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. సమస్యలను పరిష్కరించే వరకు కూడా పోరాటం కొనసాగిస్తాం అని ఆయన అన్నారు. తెలంగాణలో విద్యావ్యవస్థను కేసీఆర్ బలోపేతం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది అని ఆయన అన్నారు .ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా ముఖ్యమంత్రి సందర్శించారా కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్నారు..ఇప్పటివరకు దాదాపు 70 శాతం మంది విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందలేదని విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే పుస్తకాలు, యూనిఫాంలు అంధ చేయాలని, ఆహారం పరిశుభ్రంగా పెట్టలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లవాత్ లక్ష్మణ్, పంది హరికృష్ణ, కావటి వెంకటేష్, మహేష్, హరి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## పేదవారి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం

■ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

జయభేరి, శామీర్ పేట్, జులై 2 :

ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం పేదలకు ఇళ్లు మంజూరు చేసిందని మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా క్షీర సాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేయాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు మేలు చేస్తుందని అన్నారు. ఇళ్లు రాని వారు బాధపడవద్దని, త్వరలోనే వారికి కూడా ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వంటిమామిడి చైర్మన్ బాగానోళ్ల విజయమోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త, ఏఎంసి డైరెక్టర్ ఆదాసు మహేందర్, వైస్ ప్రెసిడెంట్ కోల నాగరాజు, మాజీ వార్డ్ మెంబర్ జంగిటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ డాక్టర్ అవార్డు గ్రహీత ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రవి



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ భారతీయ జనతా పార్టీ దేవరకొండ మున్సిపల్ శాఖ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ఉత్తమ డాక్టర్ అవార్డు గ్రహీత ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ ,డాక్టర్ శాంతి స్వరూప మేడం ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా డాక్టర్స్ డే సందర్భంగా MBBBS క్లినికల్ కార్డియాల్ జీస్ట్ డాక్టర్ విజయ్ కుమార్ కి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించడం జరిగింది సన్మానించిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, నేతల వెంకటేష్,గుండాల అంజయ్య, సముద్రాల సహదేవ్, చిత్రియాల నాగేంద్ర, నీల సుమన్, రెడ్డి శంకర్, గంజి హరి, చండీశ్వర్, అప్పం అజయ్, అర్ధం రమేష్, పున్న వెంకటేష్ నేత, ప్రమోద్, మాతంగి ప్రేమ్, సంపంగి సైదులు, చిత్రం ఉదయ్, అవ్వారి శేఖర్, తూటుపల్లి శీను, తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఢిల్లీ రమేష్



జయభేరి, చందంపేట :

చందంపేట మండలం తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన ఢిల్లీ రమేష్ బుధవారం తెలంగాణ భవనంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మండల సమస్యలు ఆయన కు వివరించినట్లు ఆయన తెలిపారు మారుమూల ప్రాంతం గిరిజన వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్చించినట్లు ఆయన తెలిపారు.

## మండల ప్రధాన కార్యదర్శిగా నడింపల్లి సత్యం గౌడ్ ఎంపిక



జయభేరి, చందంపేట :

జాతీయ బిసి సంక్షేమ సంఘం చందంపేట మండల ప్రధాన కార్యదర్శిగా నడింపల్లి సత్యం గౌడ్ ను బిసి సంక్షేమ సంఘం రాష్ట కార్యదర్శి Dr.చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా నడింపల్లి సత్యం గౌడ్ మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన రాష్ట, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు నామీద నమ్మకము ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు గ్రామ గ్రామానా బిసి ల ని చైతన్యం చేస్తూ కమిటీల నిర్మాణం స్థానిక సంస్థ ఎన్నికల్లో బిసి ల కు 42%(శాతం) రిజర్వేషన్ సాధనకోసం నావంతుగా కృషి చేస్తానని తెలియజేసినారు.

## భాగ్యనగర అమ్మవార్ల దర్శన యాత్ర

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఆషాడ మాసం పురస్కరించుకొని భాగ్య నగర అమ్మవార్ల దర్శన యాత్ర పేరుతో ప్రత్యేక డీలక్స్ బస్ నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ నుంచి ప్రతి మంగళ, శుక్ర, శనివారాల్లో ఉదయం నాలుగు గంటలకు బయలుదేరి రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయం, గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయం, జూబ్లీహిల్స్ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం, బల్కంపేట శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం, సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం, కొత్తపేట శ్రీ అష్టలక్ష్మి దేవాలయం ఆరు దేవాలయాలను ఒకే రోజు దర్శించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ప్రయాణ చార్జీ రూ.800 నిర్ణయించినట్లు తెలిపారు. డిపో పరిధిలోని భక్తుల కోసం ఎంతో పవిత్రమైన ఆషాడ మాసంలో అమ్మవార్ల దర్శనం కోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 99490 26631, 73828 33070, 96665 99890 నంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఫ్రీ బస్సు కోసం పక్కా ప్లాన్

జయభేరి, విజయవాడ, జూలై 2:




ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలోని మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించనున్నారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలన్నారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశ పెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని... ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.'బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి" అని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందిని సీఎంకు అధికారులు వివరించారు.రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది.ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు.ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు.

మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది. ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

# కోవిడ్19 వ్యాక్సిన్ వల్ల గుండెపోటు

జయభేరి, ముంబై, జూలై 2




కొన్నేళ్లుగా దేశంలో అకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు సంబంధించి ఉన్న భయాలకు సమాధానం దొరికింది. భారత దేశంలో అకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు కరోనా వ్యాక్సిన్‌కు ఎలాంటి సంబంధం లేదని తేలింది. ICMR, AIIMS లు చేసిన కొత్త అధ్యయనంలో ఈ విషయాన్ని తేల్చారు. నివేదిక ప్రకారం, గత నాలుగైదు ఏళ్లుగా ఆకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు కారణం కోవిడ్19 వ్యాక్సిన్ కాదు. కానీ ఇప్పటికే ఉన్న అనారోగ్య సమస్యలు, వ్యాధులు, చెడు జీవనశైలి, వంశపారంపర్యంగా తలెత్తిన అనారోగ్య కారణాలు వల్ల మరణాలు సంభవిస్తున్నాయని ఐసీఎంఆర్, ఏయిమ్స్ అధ్యయనంలో తేలింది. ఎవరికైనా గుండె సంబంధిత సమస్యలు, షుగర్ లేదా అధిక రక్తపోటు వంటివి ఉంటే, జన్యుపరంగా సమస్యలు ఉన్నా.. వెంటనే చికిత్స తీసుకోకపోతే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది. కనుక దేశంలో ఇటీవల పెద్దలతో పాటు యువతలో సంభవిస్తున్న ఆకస్మిక మరణాలకు కోవిడ్19 వ్యాక్సిన్‌తో సంబంధం లేదని స్పష్టం చేశారు. తాజాగా అధ్యయనం ప్రకారం కోవిడ్19 వ్యాక్సిన్ సురక్షితమైనదని. కనుక కరోనా వ్యాక్సిన్ తీసుకున్న వారు దీని గురించి భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. అధ్యయనంలో కరోనా వ్యాక్సిన్‌కు, అకస్మాత్తుగా సంభవించే మరణాలకు మధ్య ఎలాంటి సంబంధం లేదు. చాలా సందర్భాల్లో గతంలో ఉన్న అనారోగ్య సమస్యలు, ఇప్పటికే ఉన్న వ్యాధులు, వంశపారంపర్య కారణాలు, అనారోగ్యకరమైన జీవనశైలి వల్ల మరణాలు సంభవిస్తున్నాయి. అదే సమయంలో కోవిడ్19 వ్యాక్సిన్ల వల్ల కలిగే తీవ్రమైన దుష్ప్రభావం చూపడం చాలా అరుదు. ముఖ్యంగా 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల వారిలో గుండెపోటుతో అకస్మాత్తుగా సంభవించిన మరణాలను పరిశోధించడానికి రెండు ముఖ్యమైన అధ్యయనాలు నిర్వహించారు.

ఈ శాస్త్రీయ అధ్యయనాలలో యువత, మధ్య వయస్కులోనూ అకస్మాత్తుగా సంభవిస్తున్న మరణాలకు కోవిడ్ టీకాలు తీసుకోవడం కారణం కాదని తేలింది. గుండెపోటుతో పాటు చెడు జీవనశైలి, ఇప్పటికే ఉన్న వ్యాధులు, మనకు తెలియకుండా పెరిగిన అనారోగ్య సమస్యలు, వంశపారంపర్య సమస్యలు కారణాలు కారణమని పేర్కొన్నాయి. మే నుంచి ఆగస్టు 2023 మధ్య దేశంలోని 19 రాష్ట్రాల్లోని 47 పెద్ద ఆసుపత్రులలో ICMR ఈ అధ్యయనం నిర్వహించింది. అక్టోబర్ 2021 నుండి మార్చి 2023 మధ్య పూర్తిగా ఆరోగ్యంగా కనిపించిన వ్యక్తులు అకస్మాత్తుగా మరణించిన కేసులను నిపుణులు పరిశీలించారు. ఈ మరణాలకు, కోవిడ్ వ్యాక్సిన్లు తీసుకోవడానికి ఎలాంటి సంబంధం లేదని నివేదిక స్పష్టం చేసింది.AIIMS ఢిల్లీ, ICMR ల రెండో రీసెర్చ్ ఇంకా కొనసాగుతోంది. అకస్మాత్తుగా సంభవించే మరణాలకు గల కారణాలను మరింత లోతుగా అర్థం చేసుకోవడం ఈ అధ్యయనం ముఖ్య లక్ష్యం. ప్రారంభ ఫలితాలలో గుండెపోటు (మయోకార్డియల్ ఇన్ఫార్షన్) సర్వసాధారణ కారణమని తేలింది. ఈ మరణాలకు వంశపారంపర్య కారణాలు సైతం కారణమని చాలా సందర్భాల్లో గుర్తించారు. ఇప్పటివరకు ఉన్న గణాంకాల ప్రకారం, గత కొన్నేళ్లతో పోల్చితే అకస్మాత్తుగా సంభవించే మరణాల సంఖ్యలో ఎటువంటి అసాధారణ పెరుగుదల కనిపించలేదు.

# 138 రోజుల తర్వాత వంశీ విడుదల

జయభేరి, విజయవాడ, జూలై 2



గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ మోహన్ జైలు నుంచి విడుదలయ్యారు. వల్లభనేని వంశీపై 11 కేసులు నమోదు కాగా.. అన్ని కేసుల్లోనూ కోర్టులో ఊరట లభించింది. దీంతో విజయవాడ సబ్ జైలు నుంచి వల్లభనేని వంశీ విడుదలయ్యారు. వల్లభనేని వంశీ 137 రోజులుగా జైలులో రిమాండ్ ఖాదీగా ఉన్నారు. వల్లభనేని వంశీని ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో వల్లభనేని వంశీని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ రాయదుర్గం మైహోం భుజాలో ఉన్న వల్లభనేని వంశీని అరెస్ట్ చేసిన ఏపీ పోలీసులు.. విజయవాడకు తీసుకువచ్చారు. కోర్టులో హాజరుపరిచారు. కోర్టు రిమాండ్ విధించడంతో విజయవాడ సబ్ జైలుకు తరలించారు.అప్పటి నుంచి పలు కేసులలో జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వల్లభనేని వంశీ.. 137 రోజుల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చారు. వల్లభనేని వంశీ విడుదల విషయం తెలిసి వంశీ భార్యతో పాటుగా వైసీపీ శ్రేణులు, ముఖ్య నేతలు విజయవాడ సబ్ జైలు వద్దకు చేరుకున్నారు. జైలు నుంచి బయటకు రాగానే వంశీని చూసి ఆయన భార్య ఎమోషనల్ అయ్యారు. అనంతరం వంశీతో కలిసి అక్కడి నుంచి నూజివీడు కోర్టుకు బయల్దేరి వెళ్లారు.

**వల్లభనేని వంశీకి బెయిల్.. ఎన్ని రోజుల నుంచి జైల్లో ఉన్నారంటే?**

మరోవైపు నకిలీ ఇళ్ల పట్టాల కేసులో వల్లభనేని వంశీకి నూజివీడు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. దీంతో అన్ని కేసులలో వంశీకి బెయిల్ వచ్చినట్లైంది. దీంతో బుధవారం వల్లభనేని వంశీ రిలీజవుతారని అందరూ ముందే అనుకున్నారు. అయితే అక్రమ మైనింగ్ కేసులో వల్లభనేని వంశీకి ఏపీ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ మీద బుధవారం విచారణ జరిగింది. దీంతో వల్లభనేని వంశీ విడుదలపై సందేహాలు నెలకొన్నాయి. అయితే వల్లభనేని వంశీ బెయిల్ రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు ఆసక్తి చూపలేదు.అయితే తమ వాదన వినకుండా ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ ఇచ్చారని సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది సిద్ధార్థ లూత్రా వాదించారు. 195 కోట్ల రూపాయల అక్రమ మైనింగ్ జరిగిందని.. దీనికి సంబంధించి సీల్డ్ కవర్లో నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలోమైనింగ్ వాల్యుయేషన్‌పై నివేదిక ఇచ్చిన తర్వాతే చూస్తామని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. అనంతరం తదుపరి విచారణ జులై 16కు వాయిదా వేసింది. దీంతో వల్లభనేని వంశీ విడుదలకు మార్గం సుగమం కాగా.. విజయవాడ సబ్ జైలు నుంచి విడుదల అయ్యారు.




## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష సమావేశం

జయభేరి, తుర్కపల్లి, జూలై 02 :

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దేశ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ముగ్గులు పోసుకొని ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. మేస్త్రీలు మార్కెట్ ధర కంటే ఎక్కువగా లబ్ధిదారుల నుండి వసూలు చేయకూడదని ఒకవేళ వసూలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం ఆదేశించిన కొలతల ప్రకారం బేస్మెంట్ 400 నుండి 600 అడుగుల వరకు మాత్రమే ఉండాలని, 12 ఎం ఎం స్టీల్ రాడ్డులతో మాత్రమే పిల్లర్ నిర్మించుకోవాలని అన్నారు. లబ్ధిదారులకు ఇసుక కోసం ఇబ్బందులు పడవద్దని మండలంలో కాకుండా పక్క మండలం లో ఉన్న వాగులోనుండి ఇసుక రవాణాకు అనుమతిని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి సిమెంటుకలను వాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఇ శ్రీరాములు, హౌసింగ్ ఏఈ స్వర్ణ, పంచాయితీ కార్యదర్శి ఒగ్గు మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ ప్రారంభం



జయభేరి, హైదరాబాద్:

జేఎన్టీయూ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి నేటి నుండి విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించారు అధికారులు. దీనిలో 16 స్లాట్లలో రోజుకు సుమారు 1000 మంది విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ బాలు నాయక్ వెల్లడించారు. కౌన్సిలింగ్ కి వచ్చే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు అన్ని ఏర్పాట్లను చేశామని ఆయన అన్నారు. కౌన్సిలింగ్ కి వచ్చే విద్యార్థులు వారికి సంబంధించిన టెన్త్, ఇంటర్, తోపాటు ఎంసెట్ ర్యాంక్ కార్డ్, హాల్ టికెట్ , క్యాస్ట్ ,ఇన్కమ్, పత్రాలను తీసుకొని రావాలని సూచించారు. అదేవిధంగా నాన్ లోకల్ కు సంబంధించి పది సంవత్సరాల రెసిడెన్సి సర్టిఫికెట్ తో పాటు, అవసరమైన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు సైతం తమ వెంట తీసుకుని రావాలని అన్నారు. ఆన్లైన్లో కౌన్సిలింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు చేసుకున్న చోటే కాకుండా వేరే ఏ ప్రదేశం నుంచి అయినా సరే చేసుకునేలా వీలుందని గుర్తు చేశారు. కుల ధ్రువీకరణ పత్రాలు, ఇన్కమ్ ఈడబ్ల్యూఎస్ వంటివి అప్లై చేసి ఉంటే దానికి సంబంధించి కౌన్సిలింగ్ ముగిసే తేదీ వరకు అవకాశం ఉంటుందని అప్పటిలోగా తమకు అందజేయాలని సూచించారు.



# పుష్ప 2 ఘటన దృష్ట్యా సంధ్య థియేటర్‌లో హరిహర వీరమల్లు ట్రైలర్ స్క్రీనింగ్ రద్దు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న "హరి హర వీర మల్లు" సినిమా ట్రైలర్ రిలీజ్‌కు రంగం సిద్ధమైంది. ట్రైలర్‌ను జూలై 3వ తేదీ ఉదయం 11:10 గంటలకు గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని ఎన్నో థియేటర్లలో ట్రైలర్ స్క్రీనింగ్‌కు ఏర్పాట్లు చేసారు. అభిమానుల్లో ట్రైలర్‌పై నెలకొన్న ఉత్సాహం చూస్తుంటే సినిమాని భారీ హిట్ చేసేలా కనిపిస్తున్నారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ ఎక్స్ రోడ్స్ సమీపంలోని సంధ్య థియేటర్ లో కూడా ట్రైలర్ స్క్రీనింగ్ ప్లాన్ చేసారు. కాని అక్కడి పరిస్థితులు ఊహించనంతగా మారిపోయాయి. జూలై 2న ఉదయం ఎంట్రీ పాస్‌ల కోసం భారీగా అభిమానులు గుమిగూడడంతో, పరిస్థితి నియంత్రణకు పోలీసులు చాలా శ్రమించాల్సి వచ్చింది.

ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, సంధ్య థియేటర్ యాజమాన్యం భద్రతా కారణాలతో ట్రైలర్ స్క్రీనింగ్‌ను రద్దు చేసింది. "పుష్ప 2ష సినిమా రిలీజ్ సమయంలో అల్లు అర్జున్‌ను చూసేందుకు భారీగా వచ్చిన అభిమానుల కారణంగా ఏం జరిగిందో మనందరికి తెలిసిందే. అందుకే సెక్యూరిటీ విషయంలో ఏ పొరపాటూ జరగకుండా చూసేందుకు థియేటర్ యాజమాన్యం, పోలీసులు ముందస్తుగా అప్రమత్తమయ్యారు. సంధ్య థియేటర్‌లో ట్రైలర్ స్క్రీనింగ్ క్యాన్సిల్ చేసిన హైదరాబాద్‌లోని ఇతర థియేటర్లలో ట్రైలర్ స్క్రీనింగ్ యథాతథంగా కొనసాగుతుంది. హరి హర వీర మల్లు ట్రైలర్ థియేటర్లతో పాటు యూట్యూబ్‌లోనూ విడుదల కానుంది. 3 నిమిషాల 1 సెకన్ నిడివితో ఉండనున్న ఈ ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ పాత్రకు సంబంధించిన ఎలివేషన్ సీన్లు, పొలిటికల్ డైలాగ్స్ హైలైట్ కానున్నాయని తెలుస్తోంది. ట్రైలర్ ఫైనల్ కట్‌ను పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కలిసి వీక్షించి దర్శకుడిని అభినందించడం మనం చూశాం. ఈ చిత్రంలో కథానాయికగా నిధి అగర్వాల్ నటించింది. ఇందులో మునుపెన్నడు కనిపించని గెటప్‌లో కనిపించనుందట. మొదట క్రిష్ దర్శకత్వంలో ప్రారంభమైన ఈ చిత్రాన్ని, ఆ తర్వాత నిర్మాత ఏ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ పూర్తి చేశారు.. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌తో పాటు అనుపమ్ ఖేర్, సత్యరాజ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించారు.

# సంగీత్ శోభన్ కొత్త చిత్రం



స్వీయ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పతాకంపై నిహారిక కొణిదెల నిర్మిస్తున్న తాజా చిత్రం బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సంగీత్‌శోభన్, నయన్‌సారిక జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి మానసశర్మ దర్శకురాలు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్ క్లాప్‌నివ్వగా, వశిష్ఠ కెమెరా స్విఛాన్ చేశారు. ఫాంటసీ, కామెడీ జోనర్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని, కథ, కథనాలు వైవిధ్యంగా ఉంటాయని చిత్రబృందం తెలిపింది.

ఈ నెల 15 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతామని నిర్మాత నిహారిక కొణిదెల తెలిపారు. వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, అశిష్‌విద్యార్థి, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రాజు ఎదురోలు, సంగీతం: అనుదీప్‌దేవ్, స్క్రీన్‌ప్లే, సంభాషణలు: మానసశర్మ, మహేష్ ఉప్పాల, నిర్మాత: నిహారిక కొణిదెల, దర్శకత్వం: మానసశర్మ.



# ఎంత ముద్దుగుందో కదా..


అందాల చిన్నది, బ్యూటీ యాంకర్ స్రవంతి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తాజాగా ఈ అమ్మడు చాలా సింపుల్ లుక్‌లో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన పొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. బుల్లితెర బ్యూటీ యాంకర్ స్రవంతి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ బ్యూటీ తన యాంకరింగ్‌తో ఎంతో మంది మదిని దోచుకొని మంచి ఫేమ్ సంపాదించుకుంది. చాలా షోల్లో యాంకరింగ్ చేసి ఈ ముద్దుగుమ్మ తన కంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. అంతే కాకుండా ఒక్కో షోకు ఒక్కో విధంగా రెడీ అయి తన అందంతో కుర్రకారు మనసు దోచుకుంది ఈ చిన్నది. తన అందచందాలతో మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులతో చిట్ చాట్ చేస్తుంటుంది. కొన్ని రోజుల జబర్దస్త్ వేదికపై సందడి చేసిన ఈ ముద్దుగుమ్మ ఈ మధ్య ఎక్కువగా సినిమా ఈవెంట్స్ చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఏ సినిమా ఈ వెంట్ చేస్తే ఆ సినిమా గెటప్‌లో కనిపిస్తూ అందరినీ తన వైపుకు ఆకర్షించుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో కనిపించి తన అందంతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# బాలీవుడ్ చెక్కేసిన అమ్మడు..

ఒకప్పుడు దక్షిణాదిలో తోప్ హీరోయిన్. తెలుగుతోపాటు తమిళం, కన్నడ భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగులో మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత వరుసగా టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోల సరసన ఛాన్స్ కొట్టేసింది. రవితేజ, ప్రభాస్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే తెలుగు సినిమాలు వదిలేసి బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరించిన ఈ అమ్మడు.. ఇప్పుడు మాత్రం మంచి ఆఫర్స్ కోసం వెయిట్ చేస్తుంది. హిందీలో ఆమె నటించిన చిత్రాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. దీంతో ఈ బ్యూటీకి అంతగా అవకాశాలు రాలేదు. కానీ ఆమె క్రేజ్ మాత్రం వేరేలెవల్.. ఇంతకీ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా..? పైన ఫోటోలో కనిపిస్తున్న ఆ చిన్నారి ఇప్పుడు పాన్ ఇండియా క్రేజీ బ్యూటీ. ఆమె మరెవరో కాదండి.. హీరోయిన్ తాప్సీ పన్నూ. 2010లో ఝుమ్మంది నాథం సినిమాతో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్న ఈ అమ్మడు.. ఆతర్వాత ధనుష్ సరసన ఆడుకలం సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. తెలుగులో వరుస అవకాశాలు వచ్చినప్పటికీ తమిళంలో మాత్రం అంతగా ఆఫర్స్ అందుకోలేకపోయింది. తెలుగులో స్టార్ హీరోలతో కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. ప్రభాస్ జోడిగా మిస్టర్ పర్ఫెక్ట్ మూవీలో మెరిసింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే బాలీవుడ్ షిఫ్ట్ అయిన ఈ అమ్మడు.. అక్కడ సైతం హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంది. చివరగా షారుఖ్ సరసన డుంకీ చిత్రంతో హిట్టుకొట్టిన ఈ బ్యూటీ.. ఇప్పటికీ మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. ఇదిలా ఉంటే.. 11 సంవత్సరాలు డేటింగ్ చేసిన తర్వాత తాప్సీ బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోయిస్‌ను కుటుంబ సభ్యుల మధ్య వివాహం చేసుకుంది. వీరిద్దరి పెళ్లి వేడుక ఉదయపూర్ లో జరిగింది. ప్రస్తుతం తాప్సీ ములాక్ 2, గాంధారి చిత్రాల్లో నటిస్తుంది.

# త్రివిక్రమ్‌ని టార్గెట్ చేస్తూ మరోసారి పూనమ్ సెటైర్స్



ఎప్పటి నుండో త్రివిక్రమ్‌పూనమ్ కౌర్ మధ్య కోల్డ్ వార్ నడుస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. గత కొన్నేళ్లుగా ఈ ఇద్దరి మధ్య ఉన్న దూరం, విమర్శలు, పరోక్ష సెటైర్లు ఇండస్ట్రీలో చర్చకు దారితీస్తూనే ఉన్నాయి. కానీ ఈ వివాదానికి అసలు మూలం ఏంటి? పూనమ్‌కు జరిగిన అన్యాయం ఏమిటి? త్రివిక్రమ్‌పై ఆమెకు ఎందుకంత వ్యతిరేకత చూపిస్తుంది? అనే ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు. ఒకప్పుడు పరోక్షంగా ''గురూజీ'' అంటూ కామెంట్లు చేసిన పూనమ్, తర్వాత నేరుగా త్రివిక్రమ్ పేరు ప్రస్తావిస్తూ ఘాటైన విమర్శలు చేసింది. జల్సా సినిమా సమయంలో జరిగిన ఘటనల నేపథ్యంలో త్రివిక్రమ్ తనను పట్టించుకోలేదని, ఆఫర్లు ఇవ్వనందుకే అలా చేస్తుందని కొందరు వ్యాఖ్యానించారు. దానిపై స్పందించిన పూనమ్ ఎప్పుడూ అవకాశాల కోసం నేను ఎవరినీ వేధించలేదు, రిజెక్ట్ చేసిన సినిమాలే ఎక్కువ అని పేర్కొన్నారు. త్రివిక్రమ్‌పై గతంలో 'మా' అసోసియేషన్‌కి ఫిర్యాదు చేశానని పూనమ్ కౌర్ స్వయంగా వెల్లడించారు. అందుకు సంబంధించిన ఆధారాలను ఇటీవలే సోషల్ మీడియాలో కూడా షేర్ చేశారు. కానీ ఉన్నత స్థాయిలో ఉన్న దర్శకుడిపై అసోసియేషన్ చర్యలు తీసుకుందా? ఆమె ఆరోపణలకు పక్కా ఆధారాలున్నాయా? అనే విషయాల్లో ఇంకా స్పష్టత లేదు.

తాజాగా, పూనమ్ కౌర్ మరోసారి త్రివిక్రమ్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఈసారి దర్శకుడు క్రిష్ పేరు తీస్తూ ట్వీట్ చేశారు. క్రిష్ లాంటి వారు తమ సొంత కథలపై నమ్మకంతో, అథెంటిక్‌గా సినిమాలు తీస్తారు. కానీ వారి కంటే పీఆర్ స్టంట్లు చేసే వారికి, కాపీ కథలు రాస్తున్న వారికి ఎక్కువ గుర్తింపు వస్తుంది అంటూ పరోక్షంగా త్రివిక్రమ్‌పై కామెంట్స్ చేసింది. ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. 'హరిహర వీరమల్లు' సినిమా విడుదలకి దగ్గరపడుతున్న సమయంలో పూనమ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. హరిహర వీరమల్లు సినిమాకు మొదట దర్శకుడు క్రిష్ అయినా, తర్వాత జ్యోతికృష్ణ సినిమాను పూర్తి చేసిన విషయం తెలిసిందే.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com